


# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :117 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం1జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :117 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM *WED* 1 JANUARY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur*











# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక :117 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం1జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :117 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM *WED* 1 JANUARY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*


# నాకు హైకమాండ్ ఎవరూ లేరు

**పల్నాడు జిల్లా యల్లమంద గ్రామంలో పింఛన్ల పంపిణీ**

**ఇంటింటికీ తిరిగి పింఛన్లు ఇచ్చిన సీఎం చంద్రబాబు**

**గ్రామంలో ఏర్పాటు చేసిన సభకు హాజరు**






పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ (డిసెంబరు 31) పల్నాడు జిల్లా యల్లమందలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి స్వయంగా పింఛన్ లబ్ధిదారులకు నగదు అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు తలుచుకుంటే ఏదైనా సాధ్యం చేస్తారని అన్నారు. తనకు హైకమాండ్ అంటూ ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఐదు కోట్ల మంది ప్రజలే నాకు హైకమాండ్ అని పేర్కొన్నారు. తన జీవితంలో ఎన్నడూ చూడనంత విధ్వంసం గత ఐదేళ్లలో చూశానని వెల్లడించారు. అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి నిర్వీర్యం చేశారని, కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారి మళ్లించేశారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో కంపెనీలన్నీ రాష్ట్రం నుంచి పారిపోయాయని, తాము అధికారంలోకి వచ్చాక మళ్లీ ఒక్కో కంపెనీ రాష్ట్రంలోకి అడుగుపెడుతున్నాయని వివరించారు. విధ్వంస పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగిందని అన్నారు. సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకుని వేధింపులకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఆడబిడ్డలపై సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడితే తాటతీస్తానని చంద్రబాబు హెచ్చరించారు. మంచివాళ్లకు మంచిగా ఉంటా... దారి తప్పితే ఊరుకునేది లేదని అన్నారు.

ఇక, నదుల అనుసంధానంతో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామని, జలహారతి పథకానికి శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా తయారుచేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. డ్రోన్స్ ద్వారా వ్యవసాయానికి శ్రీకారం చుట్టబోతున్నామని చంద్రబాబు వెల్లడించారు. రాబోయే రోజుల్లో రైతులకు ఎటువంటి కష్టాలు రాకుండా అండగా నిలుస్తామని వివరించారు.

తాము అధికారంలోకి రాగానే చెత్తపై పన్ను ఎత్తివేశామని తెలిపారు. గుంతలు లేని రహదారులు ఉన్న రాష్ట్రంగా మార్చే బాధ్యత తమది అని పేర్కొన్నారు. "మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే జీవో నెం.217ని రద్దు చేశాం. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఇప్పటిదాకా 198 అన్న క్యాంటీన్లు నెలకొల్పాం... అవసరమైతే ఇంకా ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## పేర్ని నానికి ఏపీ హైకోర్టులో ఊరట

- గోడౌన్ లో బియ్యం మాయమైన వ్యవహారంలో పేర్ని నానిపై కేసు నమోదు
- పేర్ని నానిపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశం
- తదుపరి విచారణ సోమవారానికి వాయిదా




పెన్ పవర్ డెస్క్: వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయమైన కేసులో పేర్ని నానిపై మచిలీపట్నం తాలూకా పీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ లో ఆయనను

వివరాలు 11లో..

## పింఛను లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి కాఫీ తయారు చేసిన చంద్రబాబు..

- రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్లను పంపిణీ చేసిన ఏపీ ప్రభుత్వం
- యలమంద గ్రామంలో స్వయంగా పింఛన్లను అందించిన చంద్రబాబు
- ఏడుకొండలు అనే లబ్ధిదారుడి ఇంట్లో కాఫీ తయారు చేసిన సీఎం

వివరాలు 11లో..



## కోటప్పకొండను సందర్శించిన సీఎం చంద్రబాబు

- ఏపీలో పెన్షన్ల పంపిణీ
- పల్నాడు జిల్లా యల్లమందలో పెన్షన్లు పంపిణీ చేసిన చంద్రబాబు
- అనంతరం కోటప్పకొండ చేరుకున్న వైనం
- త్రికూటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ పల్నాడు జిల్లా యల్లమంద గ్రామంలో పెన్షన్ల పింపిణీ అనంతరం... ప్రముఖ పుణ్యక్షేత్రం కోటప్పకొండను సందర్శించారు. ఇక్కడి త్రికూటేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రికి ఆలయం వద్ద రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, ఆలయ అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో చంద్రబాబు

వివరాలు 11లో..

## రెండు ఎకరాల చంద్రబాబు వెయ్యి కోట్లు ఎలా సంపాదించారు?

- సూపర్ సిక్స్ అంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చారని అమర్ నాథ్ విమర్శ
- తమ పోరాటాలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని వ్యాఖ్య
- వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సూపర్ సిక్స్ అంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. నిరుద్యోగ యువతను మోసం చేశారని దుయ్యబట్టారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులకు ఇస్తామన్న రూ. 20 వేల పెట్టుబడి సాయం ఏమయిందని అమర్ నాథ్ ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు

వివరాలు 11లో..

## 2025కి ఘనంగా స్వాగతం పలికిన న్యూజిలాండ్, ఆస్ట్రేలియా



- ఆక్లాండ్ లోని స్కై టవర్ వద్ద ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు
- మనకంటే అరగంట ముందు కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టనున్న నేపాల్, బంగ్లాదేశ్
- రష్యాలో రెండు సార్లు కొత్త సంవత్సర వేడుకలు
- కళ్లు మిరుమిట్లు గొలిపేలా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన ఆస్ట్రేలియా

పెన్ పవర్ డెస్క్:కొత్త సంవత్సర వేడుకలకు యావత్ ప్రపంచం సిద్ధమయింది. మన దేశంలో కూడా పూర్తిగా సందడి వాతావరణం నెలకొంది. 2025 సంవత్సరానికి న్యూజిలాండ్ ఘనంగా స్వాగతం పలికింది. న్యూజిలాండ్ రాజధాని ఆక్లాండ్ లోని స్కై టవర్ వద్ద న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్ గ్రాండ్ గా జరిగాయి. మన కాలమానం ప్రకారం సాయంత్రం 3.45 గంటలకు న్యూజిలాండ్ కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి అడుగు పెట్టింది. ఆస్ట్రేలియాలో మన కంటే

వివరాలు 11లో..

## టీటీడీలో జరిగిన అక్రమాలను సీఎం దృష్టికి తీసుకెళతాం

- మీడియా సమావేశం ఏర్పాటు చేసిన టీటీడీ పాలకమండలి సభ్యుడు
- గత ప్రభుత్వ హయాంలో టీటీడీని దోచుకున్నారని వెల్లడి
- అక్రమార్కులతో రాజీ చేసుకున్నారని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:ఏపీ బీజేపీ నేత, టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి నేడు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో టీటీడీ దేవస్థానా లను వైసీపీ ఎస్టేట్లుగా మార్చారని మండిపడ్డారు. టీటీడీలో అక్రమాలు చేసిన వారిని

వివరాలు 11లో..

## రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పిన మణిపూర్ ముఖ్యమంత్రి

- జాతుల వైరంతో అట్టుడికిన మణిపూర్
- రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలకు క్షమాపణ చెప్పిన బీరేన్ సింగ్
- కొత్త సంవత్సరంలో కొత్త జీవితాలను ప్రారంభిద్దామని పిలుపు



పెన్ పవర్ డెస్క్:జాతుల మధ్య వైరంతో మణిపూర్ అట్టుడి కిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది రాష్ట్రం లో అల్లకల్లోల పరిస్థితులు కొనసాగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి

వివరాలు 11లో..

## న్యూఇయర్ పేరుతో వచ్చే లింక్స్ పట్ల జాగ్రత్త

- సైబర్ నేరగాళ్లు న్యూఇయర్ పేరుతో లింక్స్ పంపిస్తారన్న పోలీసులు
- అనుమానాస్పద లింక్స్‌పై క్లిక్ చేయవద్దని సూచన
- ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సూచన




పెన్ పవర్ డెస్క్:న్యూఇయర్ పేరుతో వచ్చే లింక్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసులు హెచ్చరించారు. 2025 కొత్త ఏడాది నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు న్యూఇయర్ పేరుతో లింక్స్‌ను పంపించి ఓపెన్ చేయమని చెప్పే ఆస్కారం ఉంటుందని, అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింక్స్‌పై క్లిక్ చేయవద్దని సూచించారు. అవగాహన లేకుండా లింక్స్‌ను క్లిక్ చేస్తే మోసపోతారని హెచ్చరించారు.తెలియని లేదా కొత్త నెంబర్ల నుంచి వచ్చే మెసేజ్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దని హెచ్చరించారు. కొత్త ఏడాదిని ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని పోలీసులు సూచన చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగేలా, ఇతరుల మనోభావాలు రెచ్చగొట్టేలా కార్యక్రమాలు చేయవద్దన్నారు. పోలీసు కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## ఏపీలో సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రమోషన్లు

- పలువురు ఐఏఎస్ లకు ముఖ్య కార్యదర్శి హోదా
- మరికొందరికి కార్యదర్శి హోదా
- ఐపీఎస్ అధికారులు సిద్ధార్థ్ కౌశల్, విక్రాంత్ పాటిల్ లకు కూడా పదోన్నతి



నూతన సంవత్సర ఆగమనా నికి ముందు ఏపీలో పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రభుత్వ శుభవార్త చెప్పింది. వారికి ప్రమోషన్లు ఇస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ ఐఏఎస్ అధికారులు సాల్మన్ ఆరోక్యరాజ్, సురేశ్ కుమార్ లకు పదోన్నతి కింద ముఖ్య

వివరాలు 11లో..

## జంఝావతిపై పాలకులు నోరు మెదపాలి

- జిల్లాలోని మంత్రి ఎమ్మెల్యేలు జంఝావతిపై దృష్టి సారించాలి
- రబ్బరు డ్యామ్, లిఫ్ట్ కెనాల్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలి
- ప్రాంతాభివృద్ధికి చర్యలు చేపట్టాలి
- ఒడిశాలో, కేంద్రంలో అనుకూల ప్రభుత్వాలతో చర్చలు జరపాలి
- ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు

-5లో

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# మోసంతో గెలిచారు.. పాలనలో ఓడారు

- కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఫైర్

**విశాఖ స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ డిసెంబర్ 31 :** విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడిన వైయ స్సార్‌సీపీ జిల్లా అ్యధ్యక్షుడు, మాజీ మంత్రి గుడి వాడ అమర్‌నాథ్.చంద్రబాబు ఆరు నెలల పాల నంతా వంచన, మోసం,హామీలు అమలు చేయ డంలో ఘోరంగా విఫలం సూపర్ సిక్స్ హామీల పేరుతో లబ్ధిదారులకు దగా ఆరు నెలల్లోనే లబ్ధి దారులకు రూ.60 వేల కోట్లు బకాయి మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడి 2024లో రెండు ప్రభుత్వాల పాలన ప్రజలు గమనించారు

ఎవరి పాలన ఎలా ఉందనేది ప్రజలకు స్పష్టంగా తెలిసింది కూటమి పాలన మోసాలను ప్రజలం తా గుర్తించారు ఇప్పటికైనా విశాఖ స్టీల్ ప్లాంట్ పై వైఖరి ఏమిటో చెప్పాలి స్టీల్‌ప్లాంట్‌పై ప్రధాని తో స్పష్టమైన ప్రకటన చేయించాలి ప్రెస్‌మీట్‌లో గుడివాడ అమర్‌నాథ్ డిమాండ్ మోసపు హామీ లిచ్చిన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చా యే కానీ, ఆరు నెలల పాలనలో ప్రజల మనసు మాత్రం గెలవలేకపోయారని వైయస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివా డ అమర్‌నాథ్ వెల్లడించారు. హామీలు అమలు చేయకపోవడమే కాకుండా, శాంతి భద్రతల పరిరక్షణ, పరిపాలనలో కూడా సీ.ఎం చంద్రబా బు పట్టు కోల్పోయారని విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆయన స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వానికి ఇచ్చిన సమయం అయిపోయిందన్న గుడివాడ, రాబో యే రోజుల్లో తమ పార్టీ అధ్యక్షుడు జగన్ ఆదే శాలతో ప్రజా సమస్యలపై ఉద్యమాలు రూపొం దిస్తామని తెలిపారు. పార్టీ అధ్యక్షుడు ప్రతి నెలా జిల్లా పర్యటనలతో నాయకులు, కార్యక ర్తలతో సమీక్షలు నిర్వహించి, వారికి దిశా నిర్దే శం చేస్తారని చెప్పారు.గుడివాడ అమర్‌నాథ్ ప్రెస్‌మీట్ పాయింట్స్ ఈ ఏడాది.. మొదటి ఐదు నెలల వైయస్సార్‌సీపీ ప్రభుత్వం, ఆ తర్వాత చంద్రబాబు నేతృత్వంలోని కూటమి పాలనతో ప్రజలు నమ్మకానికి, మోసానికి మధ్య వ్యత్యా సాన్ని పూర్తిగా గ్రహించారు.ఇచ్చిన మాట నిల బెట్టుకోవడానికి నిజాయితీగా పని చేసిన ప్రభు త్వానికి, బూటకపు హామీలిచ్చి నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఏ విధంగా పాలన చేస్తుందనేది గడిచిన ఏడా దిలో రెండు ప్రభుత్వాల పాలనతో ప్రజలు స్పష్ట మైన అవగాహనకొచ్చారు.మోసపు హామీలతో అధికారం సంపాదించారే కానీ, ఆరు నెలల పాలనతో ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం సంపాదించలేకపోయింది.వైయస్సార్‌సీపీ ప్రభు త్వం అధికారంలోకి రావడంతోనే గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల ద్వారా దాదాపు 4 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడంతో పాటు, అర్హతే ప్రామాణికంగా ఇంటింటికీ సం క్షేమ పథకాలు అందించడం జరిగింది.డీబీటీ విధానం ద్వారా ఐదేళ్లలో సంక్షేమ పథకాల రూ పంలో దాదాపు రూ. 2.74 లక్షల కోట్లు లబ్ధిదా రుల అకౌంట్లలో జమ చేశాం. రూ.10 వేల కోట్ల కు పైగా నిధులతో నాడు%-%నేడు కార్యక్ర మంలో ప్రభుత్వ స్కూళ్లను కార్పొరేట్ సంస్థలకు ధీటుగా తీర్చిదిద్దాం.అదే నాడు%-%నేడు ద్వారా ప్రభుత్వ ఆస్పత్రులను కూడా కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా తీర్చిదిద్దాం. 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టాం. రామాయపట్నం, మూలపే ట, బందర్ పోర్టు నిర్మాణాలు చేపట్టి దాదాపు పూర్తి చేసే స్థాయికి తీసుకొచ్చాం. ఫిష్ ల్యాండిం గ్ సెంటర్లు, ఫిషింగ్ హార్బర్లు నిర్మించాం. ఉత్త రాంధ్రలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్ర య నిర్మాణం ప్రారంభించాం. దేశంలో మొత్తం 11 ఇండస్ట్రియల్ కారిడార్‌లో వస్తే ఒక్క ఏపీకే 3 ఇండస్ట్రియల్ కారిడార్ లు తీసుకొచ్చిన ఘనత వైఎస్ జగన్ నేతత్వంలోనే సాధించగ లిగాం. అధికారంలో ఉన్నంత కాలం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఏపీని నిలెబట్టాం..ఆ.ర్టీ.సీ.ని ప్రభు త్వంలో విలీనం చేసి చూపించాం. మోసపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను వంచించిందని చెప్పడానికి ఈ ఆరు నెలల పాలనే సాక్ష్యం. అధికారంలోకి రావడంతోనే డీఎస్సీ ద్వారా 16 వేల మందికి ఉద్యోగాలిస్తామని మొదటి సంతకం చేసిన చంద్రబాబు.. ఈ ఆరు నెలల్లో నోటిఫికేషన్ ఇవ్వకుండా టీచర్ ఉద్యోగాల మీద ఆశలు పెట్టుకున్న నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లాడు.

పెట్టుబడి సాయం కింద ఏటా రైతులకిస్తామన్న రూ.20 వేలు ఇవ్వలేదు. ఎంత మంది పిల్ల లుంటే అంత మందికి ఇస్తామన్న తల్లికి వంద నం అందడం లేదు. 18 ఏళ్లు నిండిన మహిళ లకు నెలకు ఇస్తామన్న రూ.1500 హామీకి అతీ గతీ లేదు. 20 లక్షల మంది నిరుద్యోగ యువత కి ఉద్యోగాలిస్తామన్నారు. లేనిపక్షంలో నెలకు రూ.3 వేలు చొప్పున ఇస్తామన్న నిరుద్యోగ భృతి గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు.

ఇవి కాకుండా విద్యార్థులకు ఫీజు రీయింబ ర్స్‌మెంట్, హాస్టల్ ఖర్చుల మొత్తం బకాయి రూ.3,900 కోట్లు చెల్లించకుండా వదిలేశారు.

ఆరోగ్యశ్రీ నెట్‌వర్స్ ఆస్పత్రుల బకాయిలు రూ.3 వేల కోట్లు ప్రభుత్వం చెల్లించకపోవడంతో రోగులకు వైద్యం అందించని దుస్థితి నెలకొంది. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పి ఒక్కదాంతో మమ అనిపించా రు.ఉచిత బస్సు ప్రయాణంపై ఒకసారి దీపా వళి, ఒకసారి సంక్రాంతి, ఇప్పుడు ఉగాది అని మాయమాటలు చెబుతున్నారు. మోసం చేయ డానికి కాకపోతే ఏ సంవత్సరం ఇస్తారో ఏ పండ క్కి ఇస్తారో స్పష్టంగా చెప్పరు.చంద్రబాబు అప్పు లతో రాష్ట్రం శ్రీలంక కాలేదా.,నాడు రాష్ట్రం శ్రీ లంక అయిందని గగ్గోలు పెట్టిన చంద్రబాబు, ఆ యన నేతృత్వంలో కూటమి, అధికారంలోకి వచ్చాక, ఆరు నెలల్లోనే ఏకంగా రూ.1.12 లక్షల కోట్ల అప్పు చేసింది. మరి ఇప్పుడు రా ష్ట్రం శ్రీలంక అయినట్టు కాదా..? ఏడీఆర్' రిపోర్టుపై ఇప్పుడేమంటారు? దేశంలోనే ధనిక సీఎం చంద్రబాబు నాయకుడు అని ఏడీఆర్ రిపోర్టు బయటపెట్టింది. నాడు రూ.400 కోట్లతో మా నాయకుడు వైఎస్ జగన్ ధనిక సీఎంగా ఇదే సంస్థ రిపోర్టు విడుదల చేస్తే.. హాహాకారాలు చేసిన చంద్రబాబు, ఎల్లో మీడియా.. ఈరోజు దానికి డబుల్ రూ.935 కోట్లతో చంద్రబాబు దేశంలోనే రిచ్చెస్ట్ సీఎంగా నిలిచిన దానికి ఏం సమాధానం చెబుతారు?.పూర్ టు రిచ్ అనే చంద్రబాబు హామీ పేదలకు చెప్పాలి. పాల వ్యాపారంతో వేల కోట్లు ఎలా సంపాదించవచ్చో, ఆ కిటుకు చెబితే అందరూ ధనవంతులవు తారు.లబ్ధిదారుల బకాయిలు రూ.60 వేల కోట్లు:సూపర్ సిక్స్ పథకాల రూపంలో ఇచ్చిన హామీలు అమలు చేయని కూటమి ప్రభుత్వం గడిచిన ఆరు నెలల్లో రూ.60 వేల కోట్లు బకా యి పడింది. రాష్ట్రంలో 2 కోట్ల మంది మహిళ లకు నెలకు రూ.1500 ఇవ్వాల్సి ఉంది. దీనికి నెలకు రూ.3 వేల కోట్లు కావాలి. అదంతా బకా యి. ఏకంగా రూ.18 వేల కోట్లకు చేరింది.



పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఇస్తామన్న రూ.20 వేలు ఇవ్వలేదు. ఆ బకాయి రూ.10 వేల కోట్లకు చేరింది.తల్లికి వందనం పథకం కింద ఎంత మంది పిల్లలుంటే అందరికీ ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. ఆ విధంగా 80 లక్షల మంది లబ్ధిదారులకు రూ.12 వేల కోట్లు బకా యి పడ్డారు. నిరుద్యోగ భృతి కింద 20 లక్షల మంది యువతకు నెలకు రూ.600 కోట్ల చొ వ్పున, ఈ ఆరు నెలల్లో రూ.3600 వేల కోట్లు బకాయి పడ్డారు.ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.3 వేల కోట్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతిదీవెన బకాయిలు రూ.900 కోట్లు, దీపం పథకం సిలిం డర్లు.ఇలా అన్ని లెక్క తీస్తే లబ్ధిదారులకు ఈ ప్రభుత్వం దాదాపు రూ.60 వేల కోట్లక్కు పైగా బకాయి పడింది. ప్రభుత్వ ఆదాయం పడిపో యింది,కూటమి ప్రభుత్వం వచ్చాక జీఎస్టీ ఆదాయం దారుణంగా పడిపోయింది. వ్యాపా రాలు లేవు. నగదు చలామణి కూడా తగ్గింది. కూటమి పాలన కష్టాలకు ఆఖరుకి ఆలయాల్లో హుండీ ఆదాయం కూడా పడిపోయింది. దేవుడికి భక్తులు హుండీలో కానుకలు కూడా వేయలేకపోతున్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయక, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయక.. మరి ఈ ఆరు నెలల్లో చేసిన రూ.1.12 లక్షల కోట్ల అప్పంతా ఏమైపోతున్న ట్టు?. దీనికి ప్రభుత్వం వద్ద సమాధానం లేదు. వ్యవస్థలన్నీ పూర్తిగా నిర్వీర్యం అయిపోయా యి. శాంతి భద్రతలు అదుపు తప్పాయి. సీ.ఎం కు పాలనపై పట్టు తప్పింది. చివరికి బీసీ మంత్రులను టార్గెట్ చేసే దాకా దిగజారిపోయా రు. మంత్రులని కూడా చూడకుండా బీసీలను వేధిస్తున్నారు. మా పార్టీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేశ్‌ను ఒక కార్యక్రమంలో కలవడమే తప్పన్నట్టు.. సీనియర్ మంత్రి పార్థసారథి, టీడీపీ ఎమ్మెల్యే గౌతు శిరీషలతో వరుసపెట్టి క్షమాపణలు చెప్పించారు. ఉత్తరాంధ్ర ప్రాంతా నికి చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్.. మా నాయకులు బొత్స సత్యనారాయణకు ఎయిర్ పోర్టులో కనపడినప్పుడు మర్యాదపూ ర్వకంగా నమస్కారం చేసిన పాపానికి ఆయనతోనూ క్షమాపణలు చెప్పించుకునే దాకా వదల్లేదు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రంతో స్పష్టమైన ప్రకటన చేయించలేకపోయారు. ఆఖరుకి పరిస్థితి ఎలా తయారైందంటే. యూని యన్ నాయకులు స్థానిక ఎంపీ భరత్‌ను కలిసి నప్పుడు ఉద్యోగులకు జీతాలు అందడం లేదా? అని అంటున్నారంటే వారి చిత్తశుద్ధి అర్థమవు తుంది. ఇద్దరే ఇద్దరు ఎంపీలతో జే.డీ ఎస్ కర్నా టకలో స్టీల్‌ప్లాంట్‌కు రూ.15 వేల కోట్లు కేటా యించుకుంటే.. 21 మంది ఎం.పీ.లతో కేంద్రం లో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు విశాఖ స్టీల్‌ప్లాంట్ ను కాపాడలేరా..? ఆంధ్రుల హక్కు గా ఉన్న స్టీల్ ప్లాంట్ కోసం అల్టిమేటం ఇవ్వ లేరా.వచ్చే నెల 8న ప్రధాని మోదీ వచ్చినప్పు డైనా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో స్పష్టమైన ప్రకటన చేయించాలి. రానున్న రోజు ల్లో ప్రజా ఉద్యమాలు:,ఇంత కాలం కూటమి ప్రభుత్వానికి హామీలు నెరవేర్చే సమయం ఇచ్చాం. కానీ వారు నిలబెట్టుకోలేక పోయారు. రానున్న రోజుల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం. హామీల అమలు కోసం పోరాడుతాం.ఇప్పటికే రైతు సమస్యలపై, విద్యుత్ ఛార్జీల పెంపుపై రెండుసార్లు ఉద్యమించాం. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల కోసం జనవరి 29న మరోసారి రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమా లు చేపట్టబోతున్నాం.పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్, 26 జిల్లాలు పర్యటించి, నాయకులు, కార్యకర్తలతో సమీక్షలు నిర్వహించి, పోరాట కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేస్తారని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వివరించారు.

## మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణపై ప్రత్యేక దృష్టి




**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, డిసెంబర్ 31 :** జిల్లాలో మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాల నివారణపై ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఎస్.వీ.మాధవరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం, సరఫరా చేసేవారికి విధిగా శిక్షలు పడేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. అటవీ ప్రాంతం గుండా జరిగే రవాణాకు అటవీ శాఖ అడ్డుకట్ట వేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో, విద్యా సంస్థల్లో అవగాహన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గంజాయి, ఇతర మత్తు పదార్థాల చెడు ప్రభావాలను వివరించాలని ఆయన ఆదేశించారు. విద్యా సంస్థలలో ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యా సంస్థలలో వినియోగం వంటి అంశాలు ఉంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గంజాయి, మత్తు పదార్థాల పంటలు పండించే వారికి ప్రభుత్వ పథకాలను నిలుపుదల చేస్తామని ఆయన చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను రూపు మాపడమే ధ్యేయంగా పోలీస్ యంత్రాంగం చర్యలు చేపట్టిందన్నారు. వీటిపై ప్రత్యేక నిఘాను ఏర్పాటుచేసామని, ఈ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటివరకు 49 మందిని అదుపులోకి తీసుకున్నామని, 9 వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు. ఒడిశా నుంచి జిల్లా మీదుగా రవాణాతోపాటు వివిధ ప్రాంతాల్లో నిల్వలు పెట్టడం లేదా వినియోగించడం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల సమాచారాన్ని ప్రజలు అందించుటకు ప్రత్యేకంగా ఫోన్ నంబరును ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. సంకల్పం కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ డా. ఓ.దిలీప్ కిరణ్, ఏఎస్పీ సురాన అంకిత్ మహావీర్,కెఆర్‌ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ డి.రామచంద్ర రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి.ప్రసూన, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. విజయపార్వతి, నోడల్ అధికారి డా.ఎం వినోద్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి డి.మంజులవీణ, జిల్లా రవాణా అధికారి ఎం.శశికుమార్, జిల్లా డ్రగ్స్ నియంత్రణ అధికారి ఎ.ఆశా, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ:160 లక్షలతో తారు రోడ్డు ప్రారంభం





**కురుపాం /పాచిపెంట , పెన్ పవర్, డిశంబర్ 31 :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు వేస్తానని, ఇచ్చిన హామీని నెరవేర్చడం జరిగిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పాచిపెంట మండలం పణుకువలస పంచాయతీ చెరుకుపల్లి గ్రామం నుండి పారమ్మ గుడి వరకు సుమారు రెండు కిలోమీటర్లు తారు రోడ్డు, అర కిలోమీటర్ సిసి రోడ్డును మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చీపురువలస గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఆగష్టు నెలలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశానని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో చాలా శిలా ఫలకాలు పెట్టారని, కానీ పనులు చేయడానికి నిధులు విడుదల చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక ప్రతీ మండలానికి సుమారు ఇరవై కోట్ల రూపాయల మేరకు పనులు మంజూరు చేసామని తెలిపారు. మండలంలో గ్రామాల్లో ఉండే పనులను వారే పూర్తి చేసుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. సాలూరు నియోజకవర్గంలో ఎనభై కోట్లతో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఆసుపత్రికి వెళ్ళడానికి కూడా సరైన సదుపాయం లేదన్నారు. గర్భిణీలకు, అనారోగ్యంతో బాధపడే వృద్దులకు రోడ్డు సదుపాయం లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. వారి ఇబ్బందులను గమనించి సమస్యను ముఖ్యమంత్రి దృష్టి తీసుకువెళ్లానని, వెంటనే ఆయన స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. త్వరితగతిన రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేసుకుని నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. కారడవలస గ్రామంలో నివసించే వారు ఆసుపత్రికి వెళ్లాలంటే నలభై కిలోమీటర్లు వెళ్లాలని, వారి కోసం కంటైనర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, చుట్టుపక్కల పదమూడు గిరిజన గ్రామాల ప్రజలు అక్కడ వైద్యం చేయించుకుంటున్నారని వివరించారు. నియోజకవర్గంలో నివసించే ప్రజలకు అండగా ఉంటానని, ఏ సమయంలో వచ్చినా స్పందిస్తానని మంత్రి అన్నారు. శంబర పోలమ్మ గుడి వరకు రోడ్డు వేయించామని, గవరపల్లి ముత్యాలమ్మకు గుడి కట్టించి రోడ్డు వేయించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమయానికి పెన్షన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీ నెలా ఒకటవ తారీకునే జీతాలు అందిస్తోందని తెలిపారు. చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల ప్రజల ఆకలి తీర్చాలని ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసేసి, పేదల కడుపు కొట్టిందని కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించిందని అన్నారు. ప్రతీ కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం ఇస్తోందని, కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమ ప్రభుత్వమని, మహిళల కోసం ఉగాది నుండి ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులో తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రతీ సోమవారం ఒక్కో మండలంలో గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. గ్రీవెన్స్ కు ప్రతీ అధికారి హాజరు అవుతారని వారి సమక్షంలో సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా త్రాగు నీరు, సాగు నీరు, విద్యా, వైద్యం, రోడ్లపై దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం సుమారు మూడు వందల కోట్ల రూపాయలతో రాష్ట్రం మొత్తం రోడ్లు వేయడానికి పనులు జరుగుతున్నాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో పాచిపెంట తహశీల్దార్ రవి, మండలాభివృద్ధి అధికారి డి.వి.కె.పాత్రో, గిరిజన అభివృద్ధి సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి.సంతోష్, అసిస్టెంట్ ఇంజనీర్ బి.వి.వి. సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ రిసెప్షన్ సెంటర్ ను తనిఖీ చేసిన కలెక్టర్





**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, డిసెంబర్ 31 :** కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కోసం ప్రత్యేకంగా రిసెప్షన్ సెంటర్ ను ప్రారంభించుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. పీజీఆర్ఎస్ రిసెప్షన్ సెంటర్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్లో కొత్తగా పీజీఆర్ఎస్ రిసెప్షన్ సెంటర్ ను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఇక్కడ అర్జీలను ఇవ్వడానికి వచ్చే ప్రజలకు త్రాగునీటి సదుపాయం, టీ ఇచ్చే ఏర్పాటుచేసినట్లు చెప్పారు. కలెక్టర్ తో పాటు ఇతర జిల్లా అధికారులు పీజీఆర్ఎస్ కు వచ్చే ప్రజలపై చిరాకును ప్రదర్శించకుండా, పూర్తి శాంత స్వభావంతో ప్రతి సమస్యను విని, పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ విషయమై జిల్లా, మండల అధికారులకు మార్గదర్శకాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ వివరించారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై పటిష్టమైన ఆడిట్, శాఖాధికారులు భాద్యతపై చర్చించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలతో అధికారులు ప్రవర్తించే పద్ధతిపై అధికారులతో మాట్లాడి గ్రీవన్స్ నమోదు నుంచి రిడ్రెసల్ వరకు అధికారుల ప్రవర్తనలో మార్పు రావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కార దిశగా అందరూ కృషి చేయాలని కోరినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

**ప్రజలు తమ అర్జీలను ప్రతి రోజూ అందించవచ్చు**

ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను ప్రతిరోజు కలెక్టర్ కార్యాలయంలో అందించవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రతిరోజు మధ్యాహ్నం మూడు నుండి నాలుగు గంటల మధ్య కార్యాలయంలో అందుబాటులో ఉన్న అధికారులకు తమ అర్జీలను సమర్పించవచ్చని ఆయన సూచించారు.

## సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి.

● ఇరిడి ఎంపీటీసి సభ్యులు కద్రక మల్లేశ్వరావు..



**కురుపాం /గుమ్మలక్ష్మీపురం, పెన్ పవర్, డిసెంబర్ -31.** మండలంలోని ఆదివాసీ గిరిజన గ్రామాల్లో తాడికొండ పీహెచ్ సి పరిధిలో ఉన్న కోసింగిభద్ర, కొరడగూడ, మల్లుగూడ ఇచ్ఛాపురం, గుణధ గ్రామాల్లో ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీ వాస్తవ ఐటీడీఏ పార్వతీపురం సూచనల మేరకు మంగవారం తాడికొండ వైద్యాధికారి ఎం. బుద్దేశ్వరరావు ఆధ్వర్యంలో 2047 నాటికి సికిల్ సెల్ ఏనీమియా వ్యాది నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీటీసీ మల్లేశ్వర రావు మాట్లాడుతూ వ్యాధుల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి వి. ఎస్. ఆర్. రూరల్ మీడియా కలాజాతర టీమ్ మలేరియా, సికిల్ సెల్ ఎనీమియా ,డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాదులు నుండి కాపాడుకునే విధంగా నాటక రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ ఐ. శ్రీను, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ , రాధాక్రిష్ణ , ఎం.ఎల్.హెచ్.పి. బి.అమల , ఏ.ఎన్.ఎం. చామంతి ,చంద్రకళ ప్రభావతి ,ఆశా కార్యకర్తలు గ్రామస్తులు, మహిళలు ,యువత పాల్గొన్నారు.

## బాధితులకు త్వరగా నష్టపరిహారం చెల్లించాలి






**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్ , డిసెంబర్ 31:** జిల్లాలోని ఎస్.సి, ఎస్.టి వర్గాల ప్రజలపై జరిగిన దాడుల కేసుల్లో బాధితులకు త్వరగా నష్ట పరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్.సి,ఎస్.టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్.పీ. ఎస్.వి. మాధవరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కేసును పరిశీలించి వివరాలు అడిగారు. కేసుల విచారణ పక్కాగా నిర్వహించి త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. బాధితులకు త్వరగా పరిహారం అందాలని, దీనిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. డివిజనల్ స్థాయిలో కూడా త్రైమాసిక సమావేశాలను నిర్వహించాలని, తద్వారా మరింత త్వరగా కేసులు పరిష్కారం కాగలవని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్.సి., ఎస్.టి. కేసులలో నిజానిజాలు తెలుసుకొని కేసులు పెట్టాలని, తప్పుడు కేసులు పెట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత కేసు లను త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని, వారికి రావలసిన నష్టపరిహారం త్వరగా అందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవరెడ్డి జిల్లాలో ఎస్.సి, ఎస్.టి వర్గాల ప్రజలపై ఎటువంటి దాడులు జరగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటివరకు నమోదైన కేసుల్లో బాధితులకు నష్ట పరిహారం చెల్లింపు నకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఇందుకు సంబంధిత శాఖల సహకారం కూడా తీసుకుంటున్నామని అన్నారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్.పి. డా.ఒ.దిలీప్ కిరణ్, ఎ.ఎస్.పి. సురానా అంకిత మహావీర్, డిఆర్ఓ కె.హేమలత, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం.డి. గయాజుద్దీన్, జిల్లా వైద్య శాఖాధికారి డా. కె.విజయపార్వతీ, జిల్లా అటవీ శాఖాధికారి జి.ఎ.పి.ప్రసూన, కమిటీ సభ్యులు డి.శాంతిరాజ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్ పవర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సర్పంచ్ రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 31:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ దొడ్డికొండ గ్రామంలో దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ పెన్ పవర్ 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నించడం మన హక్కు నినాదంతో ప్రజల పక్షాన నిలబడి పార్టీలకు అతీతంగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలు పొందిన పెన్ పవర్ పత్రిక యొక్క క్యాలెండర్ ను ఆవిష్కరించటం ఆనందంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దలు మాజీ సర్పంచ్ తగ్గి లింగన్న దొర, వసుపరి చిరంజీవి, అరడ ఈశ్వరరావు, పాంగి బాబురావు, జుర్ర రమణ మరియు పెన్ పవర్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు పాల్గొన్నారు.

## ఎన్. టి. ఆర్. భరోసా పెన్షన్ పథకం నిరుపేదలకు ఒక వరం..



పెన్షన్ ల పంపిణీ లో కురుపాం ఎమ్మెల్యే టి. జగదీశ్వరి, టీడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ దేవ్..

**కురుపాం ,పెన్ పవర్, డిసెంబర్ -31,** ఎన్. టి. ఆర్. భరోసా పెన్షన్ పథకం నిరుపేదలకు ఒక వరమని దీనిని ప్రతి ఒక వృద్దులు, వితంతువులు,వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే టి. జగదీశ్వరి , టీడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ దేవ్ లు అన్నారు. మంగళవారం మండలంలోని గుమ్మ గిరిజన గ్రామంలో పెన్షన్ లబ్ధిదారులకు నేరుగా తమ ఇంటి వద్దకే వెళ్లి పెన్సన్స్ ను పంపిణి చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరి కి సంక్షేమ పథకాలు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండయ్య, మాజీ ఎంపిపి రమణ మూర్తి, నాయకులు కోలా రంజిత్, చందక రామ కృష్ణ, వెంపటాపు భారతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలి



**కురుపాం/ పార్వతీపురం, పెన్ పవర్, డిసెంబర్ 31:** జిల్లాలో ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.వి. మాధవ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం తప్పనిసరి చేయాలని, ధరించని వారికి అపరాధ రుసుము వసూలుచేయాలని సూచించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం, అతివేగం వలన జరిగే ప్రమాదాల గురించి అందరికీ తెలిసేలా, కనబడేలా పోస్టర్లను అతికించాలని, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రహదారి ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రజలు స్పందించి క్షతగాత్రులను తక్షణమే దగ్గరలోని ఆసుపత్రిలో చేర్పించి, వైద్యం అందేలా చూసే వారికీ అవార్డులను ప్రకటించాలని, ఇందుకు స్థానిక ఎంపీడీఓ, ఎస్హెచ్ఓల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదకర రహదారులు, మలుపుల వద్ద ముందుగా గుర్తించే బోర్డులను ఉంచాలని, ట్రాఫిక్ ను నియంత్రించేందుకు సిగ్నల్ లైట్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో రహదారి ప్రమాదాలను పూర్తిగా నివారించాలని, ఇందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం రావాలని, ఇందుకు అవసరమైన ర్యాలీలను, ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యస్.వి. మాధవ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు జిల్లా యంత్రాంగంతో కలిసి కృషి చేస్తామన్నారు. ఇప్పటికే హెల్మెట్ ధారణ, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై అపరాధ రుసుమును విధించడం జరుగుతుందని తెలిపారు. రహదారి భద్రతపై ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని అన్నారు. లారీ,ఆటో డ్రైవర్లు ,ఆర్టిసి డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడా ఎటువంటి సమస్య లేకుండా చేసేందుకు పోలీస్ యంత్రాంగం తరపున అన్ని కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన వివరించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ డా. ఓ.దిలీప్ కిరణ్, ఏఎస్పీ సురాన అంకిత్ మహావీర్,కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ డి.రామచంద్ర రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి.ప్రసూన, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. విజయపార్వతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి.మంజుల వీణ, జిల్లా రవాణా అధికారి ఎం.శశికుమార్, ఇతర శాఖాధికారులు, కమిటి సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు కూటమి ప్రభుత్వం భరోసా



● రాష్ట్ర మహిళా సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి..



**కురుపాం / సాలూరు , పెన్ పవర్, డిశంబర్ 31:** పేదలకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యా రాణి అన్నారు. మంగళవారం సాలూరు పట్టణంలో ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు వేల పింఛను ను నాలుగు వేల రూపాయలకు పెంచిందని తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఒక రోజు ముందే పింఛను పంపిణి చేస్తుంటే, వృద్ధులు,పేదల కళ్ళల్లో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. వృద్ధులకు, వితంతువులకు దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వనంత పింఛను నాలుగు వేల రూపాయలను కూటమి ప్రభుత్వం ఇస్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటులో ఉన్నా వృద్ధులు, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వికలాంగులకు ఆరు వేలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి పది వేలు, పూర్తిగా మంచం మీద నుంచి కదల్లేని వారికి పదిహేను వేల రూపాయలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతీ కుటుంబానికి ఇంటి పెద్ద కొడుకుగా భరోసా, భద్రత కల్పించే బాధ్యత తీసుకున్నారని మంత్రి అన్నారు. జిల్లాలో 107, సాలూరు నియోజకవర్గంలో 29 కొత్త పింఛన్లు మంజూరు అయ్యాయని దీని వల్ల మరికొన్ని కుటుంబాలకు ఆసరా లభిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో భర్త మరణిస్తే భార్యకు వితంతు పింఛను రావాలంటే సంవత్సరాలు ఎదురు చూడాల్సి వచ్చేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భర్త మరణిస్తే భార్యకు వితంతు పింఛను వెంటనే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో సాలూరు మున్సిపల్ కమీషనర్ చెక్కా సత్యన్నారాయణ, 19, 20 వార్డు కౌన్సిలర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎంపీ భరత్

ప్రగతి పథంలో ముందడుగు వేస్తున్న విశాఖప ట్నం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం డిసెంబర్ 31** :విశాఖపట్నం: విశాఖపట్నం ప్రజలందరికీ ఎంపీ శ్రీభరత్ గారు హృదయపూర్వక నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరూ బాధ్య తాయుతంగా, శాంతియుత వాతావరణం లో బంధుమిత్రులతో కలిసి ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో సుఖసం తోషాలను, ఆయురారోగ్యాలను, విజయాలను అందించాలని ఆకాంక్షించారు.అలాగే, 2025 సంవత్సరం విశాఖపట్నం కోసం మరిన్ని అభి వృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో నగరంలో పెద్ద ప్రాజెక్టుల ప్రారంభం, సాంకేతికత మరియు మౌలిక వసతుల పెంపు, యువతకు ఉద్యోగ అవకాశాలు వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు.కొన్ని కారణాల వల్ల ఈసారి నూతన సంవత్సరం రోజున ప్రజలకు మరియు కార్యకర్తలకు వ్యక్తిగతంగా అందుబా టులో ఉండలేనని పేర్కొంటూ, తన శుభాకాంక్ష లు అందరికి ముందుగానే తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.వెలుగు నింపే విశాఖపట్నం కోసం కొత్త ఏడాది వేళ సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగు దాం అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు..

## అత్యాచార ఘటనపై ఆందోళన వ్యక్తం చేసిన ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి శంకరరావు.

ఘటనపై నివేదిక కోరిన చైర్మన్.




**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్ 31.** అల్లూరి జిల్లా పాడేరు జి.మాడుగుల మండలం గాంధీనగర్ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని అత్యాచార ఘటనపై రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ ఆందోళన వ్యక్తం చేసారు.విద్యార్థిని అత్యాచార ఘటనకు సంబంధించి వివరాలు మీడియా కథనాల ద్వారా తెలుసుకున్న కమిషన్ చైర్మన్ శంకరరావు స్పందించారు.జరిగిన ఘటనపై ఆందోళన వ్యక్తం చేసారు ఆశ్రమ పాఠశాలల బాధ్యులు కూడా అప్రమత్తంగా వుండాలనీ,నిరంతర పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం వుందన్నారు. అత్యాచార ఘటనలకు పాల్పడిన వారికి కఠినంగా శిక్షించాల్సి వుందన్నారు.

విద్యార్థిని అత్యాచార ఘటనకు సంబంధించి సమగ్ర నివేదిక ను అందజేయాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు.

ఇటువంటి సంఘటనలు భవిష్యత్ లో చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి శంకరరావు కోరారు

# ఇంటి వద్దే పింఛన్లు.







- ఫించన్ల పంపిణీ పకడ్బందీగా నిర్వహించండి.
- ఒక రోజు ముందుగానే ఫించన్ల పంపిణీ - లబ్దిదారుల సంతృప్తే ముఖ్యం.
- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్.

**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్ 31.**ఫించన్ల పంపిణీని అత్యంత పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఫించన్ పంపిణీ సిబ్బంది,అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే ఫించన్ పంపిణీని ప్రారంభించిన విషయం విదితమే.


ఈ నేపధ్యంలో మంగళవారం హుకుంపేట మండలం తాడిపుట్టు పంచాయతి ఫరిదిలోగల గడుగుపల్లి గ్రామంలో కలెక్టర్ స్వయంగా ఫించన్ పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లబ్దిదారుల సంతృప్తే ముఖ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి లబ్దిదారునికి వారి ఇంటివద్దే ఫించన్ పంపిణీకి అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేసారు.వీలుకాని పక్షంలో కొన్ని ప్రాంతాలలో లబ్దిదారు ఇంటి నుండి 300 మీటర్ల లోపు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కార్యక్రమాన్ని అత్యంత పక్కాగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 78% శాతం పైగా ఫించన్ పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు.జిల్లాలో (1,23,679)మంది ఫించన్ లబ్దిదారులకు రూ.(51,78,50,500)లు ప్రభుత్వం విడుదల చేసిందని, అందులో ఒక్క పూట లోనే (96,861) మంది లబ్దిదారులకు రూ.(40,40,78,500)లు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.కుటుంబంలో పింఛను తీసుకునే భర్త చనిపోతే ఆ పింఛను మొత్తాన్ని అతని భార్యకు వితంతువు కేటగిరీ కింద వెంటనే ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, అదేవిధంగా మూడు నెలలుగా పింఛన్ తీసుకోని లబ్దిదారులకు కూడా రెండు, మూడు నెలల పింఛన్ మొత్తాన్ని కలిపి ఇదే నెలలో ఒకేసారి అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఇంటివద్దే పింఛన్లు అనే లక్ష్యం క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.సిగ్నల్ సమస్య ఉన్న చోట మినహా, మిగిలిన అన్ని చోట్లా ఇళ్లవద్దకే వెళ్లి పింఛను అందజేయాలనే ఆలోచనను పక్కాగా అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి వి.మురళి,ఎంపిడిఓ టి.రమాదేవి, స్థానిక సర్పంచ్ ఎస్.సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## జంఝావతిపై పాలకులు నోరు మెదపాలి

- జిల్లాలోని మంత్రి ఎమ్మెల్యేలు జంఝావతిపై దృష్టి సారించాలి
- రబ్బరు డ్యామ్, లిఫ్ట్ కెనాల్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలి
- ప్రాంతాభివృద్ధికి చర్యలు చేపట్టాలి
- ఒడిశాలో, కేంద్రంలో అనుకూల ప్రభుత్వాలతో చర్చలు జరపాలి
- ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు





**కురుపాం / పార్వతీపురం :పెన్ పవర్, డిసెంబర్ -31,** గత ఐదు దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన జంఝావతి ప్రాజెక్టు పై జిల్లా పాలకులు నోరుమెదపాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి, జాతి మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు కోరారు. మంగళవారం ఆయన పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు ఎన్నికల హామీగా ఉపయోగించుకుంటూ జంఝావతి ప్రాజెక్టును నిర్లక్ష్యానికి గురిచేసాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో, ఒడిస్సాలో, కేంద్రంలో అనుకూల ప్రభుత్వాలు ఉండటంతో జంఝావతి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు ప్రయత్నించాలన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులపై నదుల అనుసంధానికి ప్రాధాన్యతనిస్తున్న ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, ప్రాజెక్టు పూర్తికి ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈలోపు రబ్బరు డ్యామ్, లిఫ్ట్ కెనాల్ పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కనీసం ప్రాజెక్టు పై అధికారులతో సమీక్ష నిర్వహించాలన్నారు. రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రాజెక్టును పరిశీలించి పరిస్థితిని చక్కదిద్దాలన్నారు. జంఝావతి ప్రాజెక్టు పూర్తయితే ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. వలసలు తగ్గుతాయి అన్నారు. ఏడాదికి రెండు పంటలు, అపరాలు పండించుకుని రైతులు సుభిక్షంగా ఉంటారన్నారు. ఒడిస్సా ప్రభుత్వంతో చర్చలు జరిపి, వివాదాన్ని పరిష్కరించి ప్రాజెక్టు పూర్తి చేయాలని కోరారు. 1976లో రూ. 13.50 కోట్ల అంచనా వ్యయంతో, 24640 ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందించేందుకు ప్రారంభమైన జంఝావతి ప్రాజెక్టు అప్పటినుంచి ఇప్పటివరకు పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచిందన్నారు. ఎన్నికల సమయంలో గుర్తుతెచ్చుకొని ఎన్నికల హామీగా రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయన్నారు. జంధ్యావతి పూర్తయితే కొమరాడ, పార్వతీపురం, సీతానగరం, గరుగుబిల్లి, మక్కువ తదితర మండలాల్లో పంటలు పుష్కలంగా పండి ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో ప్రాజెక్టుకు కదలిక వచ్చిందన్నారు. పాలకులు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే వచ్చే ఏడాది ప్రాజెక్టు పూర్తయ్య అవకాశం ఉందన్నారు. రైతు సుభిక్షంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. 2025లో జంఝావతి ప్రాజెక్టు పెండింగ్ కాలువలు నిర్మాణ పనులు జరిగేలా, రబ్బరు డ్యాం, లెఫ్ట్ కెనాల్ పూర్తిస్థాయిలో పనిచేసేలా, ప్రాజెక్టు పూర్తయ్యేలా పాలకులు ప్రయత్నాలు చేయాలని కోరారు.ు

## గిరిజన సంక్షేమ మంత్రి హామీ తో ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల సమ్మె తాత్కాలిక విరమణ...



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, డిసెంబర్ – 31.** ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మడి సంధ్యారాణి హామీ మేరకు గిరిజన సంక్షేమ గురుకుల పొరుగు సేవల ఉపాధ్యాయ / అధ్యాపకులు రాష్ట్రవ్యాప్తంగా 1659 మంది 45 రోజులు శాంతియుత గాంధీయ మార్గంలో చేపట్టిన దీక్షను గౌరవ గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి మా న్యాయమైన డిమాండ్లు , ఉద్యోగ భద్రతకల్పిస్తానని , 2022 పి .ఆర్. సి ప్రకారం జీతాలు చెల్లిస్తానని , ఔట్సోర్సింగ్ నుండి కాంట్రాక్టు విధానం లోకి మార్పు చేస్తానని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా దీక్షను విరమిస్తామని జిల్లా కమిటీ ద్వారా తెలియజేస్తున్నాం. మీరు తక్షణమే వెళ్లి మీ విధుల్లో ఎలాంటి ఆంక్షలు లేకుండా చేరండి కొద్దిరోజుల్లో మీ సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపిస్తానని హామీ ఇవ్వడంతో మంత్రివర్యులు మాటను గౌరవిస్తూ తాత్కాలికంగా రాష్ట్రవ్యాప్తంగా /జిల్లావ్యాప్తంగా దీక్షను విరమిస్తున్నామని రాష్ట్ర %ఉ% జిల్లా ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయ అధ్యాపక సంఘం తరపున మంగళవారం కమిటీ సభ్యులు తెలిపారు. సమ్మెకు మొదటి రోజు నుండి 43వ రోజు వరకు ఆదివాసి సంఘ నాయకులు టి.ఆర్.ఎఫ్ గిరిజన సంఘ నాయకులు, గిరిజన సంక్షేమ సంఘ నాయకులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, యుటిఎఫ్,ఏ పి టి ఎఫ్,పి ఆర్ టి యు, ఆట. సిపిఎం, సిపిఐ,సిఐటియు,శ్రామిక మహిళా సంఘము,ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ కమిటీ,విద్యార్థి సంఘ నాయకులు,ఏ ఎస్ ఎఫ్ ఐ, ఎస్ఎఫ్ఐ, ప్రజానాట్యమండలి పాల్గొని మద్దతు తెలియచేసిన ప్రతి ఒక్కరికి జిల్లా కమిటీ ద్వారా ధన్యవాదములు తెలియజేస్తున్నాము....ఇట్లు జిల్లా అధ్యక్షులు నిమ్మక దివాకర్,జిల్లా సెక్రెటరీ అరసాడ రమేష్,జిల్లా కమిటీ సభ్యులు రా యల వెంకట్, శ్రీను,కళ్యాణి,ఉమారాణి,బిందు ,
జిల్లా సభ్యులు పాల్గొన్నారు

## అత్యాచార ఘటన విధితామే.





- నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ హెచ్ఎం,వార్డెన్లను తక్షణమే సస్పెండ్ చేయాలి.
- మహిళా సంఘాలు%ఉ% గిరిజన సమాఖ్య సంఘాలు డిమాండ్.

**పాడేరు, పెన్ పవర్ డిసెంబర్ 31.** పాడేరు జి.మాడుగుల మండలం గాంధీనగర్ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల లో విద్యార్థినిపై అత్యాచార ఘటన విధితమే.

స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే విద్యార్థినిపై అత్యాచారం జరిగిందని మహిళా సంఘాలు ఆరోపణ. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య సంఘం మండిపడింది. విద్యార్థిని తల్లితండ్రులు విద్యార్థినికి 25వ తేదీన స్కూల్లో దిగబెట్టిన సీసీటీవీ విజువల్స్ చూస్తూ ఉంటే,

ఆ ఆశ్రమ పాఠశాలలో స్కూల్ యాజమాన్యం ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో కళ్ళకు అద్దం పట్టినట్లు స్పష్టంగా కనిపిస్తుంది.కనీసం స్కూల్లో ఎవరు వస్తున్నారో ఎవరు బయటకు వెళ్తున్నారో స్కూల్ యాజమాన్యం పట్టించుకునే పరిస్థితి లేకపోవడం చాలా దుర్మార్గమని వారన్నారు. స్కూల్ యాజమాన్యం వారి తప్పులను కప్పిపుచ్చుకునేందుకు అధికారులు వారికి వెనకేసుకుని రావడం ఇంతకన్నా దుర్మార్గమైన చర్య ఇంకేమీ ఉండదని వారన్నారు. విద్యార్థిని స్కూల్ నుండి తప్పిపోయి మూడు రోజులకు గడిచిన తల్లితండ్రులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా,తల్లితండ్రులు కుటుంబ సభ్యుల మీదనే దురుసుగా స్కూల్ యాజమాన్యం ప్రవర్తించడం దురదృష్టకరమని,వారన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో కూర కుప్పులేదని, కారం లేదని వార్డెన్,హెచ్ఎం లను సస్పెండ్ చేస్తున్న అధికారులు అత్యాచారం జరిగినటికి బాహ్య ప్రపంచానికి తెలిసి మూడు రోజులు అవుతున్న సమగ్ర విచారణ జరిపించకుండా స్కూల్ యాజమాన్యంనికి వత్తాసు పలుకుతూ అంతా తల్లిదండ్రులకు తెలుసుని తల్లితండ్రులపై నెపం నెట్టడం సరైన పద్ధతి కాదు అని ఇప్పటికైనా అధికారులు విద్యార్థినికి న్యాయం చేయాలని,నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ యాజమాన్యం ను తక్షణమే సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో ఉద్యమ ఉద్రిక్తం చేస్తామని మహిళా సంఘాలు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు.కంబిడి లతకుమారి, బి రాణి, విమల, స్వరూప.ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ. కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.



## పంచ గ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కా రం

**బి.ఆర్. టి.ఎస్. బాధితులకు టీ.డీ.ఆర్ ఇప్పిం చే పూచీ నాది భీమిలి ఎమ్మెల్యే గంటా**



**భీమిలి, పెన్ పవర్, డిసెంబర్ 31 :**పంచ గ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కా రం చూపించే దిశగా ప్రభుత్వం అడుగులేస్తోం దని, వచ్చే ఎన్నికల్లో దీని ప్రస్తావన ఇక ఉండ దని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. అడవి వరం ఎస్సీ కాలనీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లా డారు. ప్రతి ఎన్నికల్లోనూ పంచ గ్రామాల భూ సమస్య ఒక నెరవేరని హామీగా మిగిలిపోతోం దన్నారు. ఈ అంశంపై ఇప్పటికే అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పలు దఫాలు అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమా వేశమయ్యారని, త్వరలోనే అందరికీ ఆమోద యోగ్యమైన శాశ్వత పరిష్కారం చూపిస్తామ న్నారు. బి.ఆర్.టి.ఎస్.రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయిన వారికి టిడీఆర్ ఇప్పించే పూచీ తనదని హామీ ఇచ్చారు. తణుకు టీడీఆర్ స్కాం పేరు చెప్పి సింహాచలం టీడీఆర్ లను ఆపడం సరి కాదన్నారు. గతంలో భీమిలిలో 16 వేల పార్టీ సభ్యత్వాలు చేయగా ఇప్పటివర కూ 82 వేలు చేశామని, గడువులోగా లక్ష సభ్యత్వాల మార్కును అధిగమిస్తామని పేర్కొ న్నారు. వైసీపీ ప్రభుత్వం 13 లక్షల కోట్ల అప్పు లు మిగిల్చినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక పక్క ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దు తూనే మరోవైపు ఒకటవ తేదీన పెన్షన్లు, ఉద్యో గులకు జీతాలు ఇస్తున్నారని వివరించారు. 65 లక్షల మంది పెన్షనర్లకు 25 రకాల పెన్షన్లు అంది స్తున్నామన్నారు. పెన్షన్ల పంపిణీలో వార్డు కార్పొ రేటర్ పి.వి.నరసింహం, వార్డు అధ్యక్షుడు పి.శ్రీ నివాస్, పార్టీ నాయకులు గుసిడి శంకర్రావు, గో పాల్ తదితరులు పాల్గొన్నారు.

## 30,35,37 వ వార్డు ల్లో ఫించన్ పంపిణీ

దక్షిణం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 31 :**జీ.వీ.ఎం.సీ పరిధి 30,35,37వ వార్డుల్లో ఎమ్మె ల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మంగళవారం ఫించన్లు పంపిణీ చేసారు.30వ వార్డు లో వార్డు బాయ్ లైన్ కాలని,37వ వార్డు జబ్బర్ తోట సచివాల యం ఏరియా,35 వ వార్డు ప్రసాద్ గార్డెన్స్ హా స్పిటల్ ఏరియాలో ఎమ్మెల్యే ఫించన్లు పంచ డం జరిగింది. అలాగే ఆ వార్డులలో ఉన్న సమ స్యలు అడిగి తెలుసుకొని వాటి పరిస్కారం దిశగా చర్యలు తీసుకోవాలని జోనల్ కమీషనర్ మల్లయ్య నాయుడు కి సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు ,30వ వార్డు కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం,జనసేన వార్డు అధ్యక్షురాలు యజ్ఞ తెలుగు దేశం వార్డు అధ్యక్షులు డొకర రమణ,35వ వార్డు మాజీ కార్పొరేటర్ పిల్లి వరలక్ష్మి,గుల్లిపిల్లి అనందయ్య,ఇన్చార్జి శ్రీని వాస్ ,జనసేన వార్డు అధ్యక్షులు లెంకాత్రి నా ధ్,37 వ వార్డు అధ్యక్షులు గరికిన రవి, తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చిన్న,కూటమి నాయ కులు పాల్గొన్నారు.

## ముచ్చర్లను ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తాం

● భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు





**భీమిలి, పెన్ పవర్, డిసెంబర్ 31. :**అభివృద్ధి కోసం ఒక తాటి పైకి వచ్చిన ముచ్చర్ల ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. నూ రు శాతం టీడీపీ సభ్యత్వాలు సాధించిన ము చ్చర్ల గ్రామ ప్రజలను ఆయన అభినందిస్తూ గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆనందపురం మండలంలోని గిడిజాల, ముచ్చర్లలో మంగళ వారం పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముచ్చర్ల స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ముచ్చర్ల ఇనాం భూ సమస్య తీరుస్తామని, రూ.50 లక్షలతో మంచి నీటి సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. బస్ సదుపా యం అందుబాటులోకి తీసుకు వస్తామని, కళ్యాణ మండపాన్ని నిర్మిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నప్పటికీ క్రమం తప్పకుండా ఒకటవ తేదీన పెన్షన్లు, ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామ న్నారు. విశాఖకు 2 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, వేలాది మందికి ఉపాధి అవకా శాలు లభిస్తాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జానకి, ఘట్టమనేని సుభాష్ చంద్రబో స్, పార్టీ నాయకులు శివ, బి. ఆర్.బి.నాయుడు, గండ్రెడ్డి సోంబాబు, తాట్రాజు అప్పారావు, అప్ప ల రాము తదితరులు పాల్గొ న్నారు.

## ఎస్సీ కులగణనపై 7వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ

జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, డిసెంబరు 31 :**ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 07వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తెలిపారు. డిసెంబర్ 31వ తేదీతో గడువు ముగియనుండటంతో మరొక వారం రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఓపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసినట్లు తెలి పారు. ఈ మేరకు జనవరి 7వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 11వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 17వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రక్రియను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ప్రకటన ద్వారా ఆదేశించారు.

# కొత్త సంవత్సర లక్ష్యం రక్తహీనత రహిత జిల్లా

మన్యం జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్...

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, డిసెంబరు 31:** నూతన సంవత్సరంలో జిల్లాను రక్తహీనత నుంచి విముక్తి కల్పించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 2024 సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాలను, 2025లో నూతన ప్రణాళికలను తెలియజేశారు. రక్తహీనత నియంత్రణపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించిందన్నారు. గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, గర్భిణులను దత్తత తీసుకునేందుకు దత్తత అధికారులను నియమించినట్లు తెలిపారు. స్థానికంగా లభించే ఆహారం, జీవనశైలి అలవాట్లను మార్చుకోవడం ద్వారా రక్తహీనతను నియంత్రించేందుకు అనుసరించాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కొన్ని అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత ఎక్కువగా కనిపిస్తోందని ఆయన తెలిపారు. రక్తహీనతను నియంత్రించేందుకు స్వచ్ఛందంగా విరాళం ఇవ్వవచ్చని జిల్లాలో "బాలిక శిశు అభివృద్ధి నిధి" (ఖాతా నం.069901000332, ఐ. ఎఫ్.ఎస్. సి కోడ్: ఐ.సి.ఐ.సి.ఐ 0000701) ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. జిల్లా యంత్రాంగం విద్య, మాతృ,శిశు మరణాల రేటు, గృహాల నిర్మాణం, పారిశుధ్యం, మౌలిక సదుపాయాలపై దృష్టి సారించిందని చెప్పారు. గుమ్మలక్ష్మీపురం, సాలూరులో గర్భిణీ స్త్రీల వసతి గృహంతో పాటు సీతంపేటలో కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా సాలూరు మండలం తోణం పీహెచ్‌సీ కారడవలసలో కంటైనర్ ఆధారిత ఆసుపత్రులు (గిరి వైద్య ఆరోగ్య కేంద్రం) జిల్లాలోనే తొలిసారిగా ప్రారంభించామని చెప్పారు. ఇది రాష్ట్రంలో తొలిసారి అని ఆయన వివరించారు.

కురుపాం నియోజకవర్గంలో రెండు, పాలకొండ నియోజకవర్గంలోని భామిని మండలంలో ఒకటి రాబోయే వారంలో ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో మలేరియా నివారణకు డ్రోన్‌ల ద్వారా ఐఆర్ఎస్ పిచికారీ చేయడంతోపాటు గతేడాది లక్ష గంబూషియా చేపల పెంపకం చేపట్టగా ఈ ఏడాది పది లక్షల చేపలు పెంచుటకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని తెలిపారు. హాస్టళ్లలో కొన్ని అనారోగ్య కారణాల కేసులు నమోదయ్యాయని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ల మరమ్మతుల కోసం సుమారు రూ.189 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. 31.72 కిలోమీటర్ల మేర రూ.29.61 కోట్లతో 19 రోడ్లు వేస్తున్నామని, ఎన్ఆర్ఈజీఎస్ మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.211 కోట్లతో దాదాపు 472 పనులు మంజూరయ్యాయని, వీటిలో ఇప్పటికే రూ.102 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇందులో 190 తారు రోడ్లు, రక్షణ గోడలు ఉన్నాయని ఆయన చెప్పారు. అన్ని గ్రామాలకు కనెక్టివిటీ ఉండేలా రోడ్ల కోసం రూ.570 కోట్లు అవసరమని అంచనా వేశామని తెలిపారు.



రూ.23 కోట్లతో గుంతల లేని రోడ్లు చేయుటకు పనులు జరుగుతున్నాయని, వచ్చే మార్చి నాటికి ముగుస్తుందని చెప్పారు. "పారిశుధ్యంకు ప్రాధాన్యత ఇస్తూ, చెత్త నుండి సంపదను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నమని ఆయన అన్నారు. స్వచ్ఛ గ్రామంగా ఉండేందుకు స్వచ్ఛందంగా గ్రామ వాలంటీర్లు ముందుకు వచ్చి చెత్తను సేకరించేందుకు గ్రామం నుంచే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. బహిరంగ మలవిసర్జన రహిత సమాజం, స్వచ్ఛ గ్రామాలను "స్వచ్ఛ సుందర పార్వతీపురం" కార్యక్రమంలో భాగంగా ఆవిష్కృతం చేస్తున్నట్లు ఆయన వివరించారు. డయల్ యువర్ ఆఫీసర్ ప్రోగ్రామ్‌లను సామాన్యులకు చేరవేయడంతోపాటు, పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. జీవనోపాధి కార్యక్రమాల కింద జీడిపప్పు, పసుపు, చింతపండు, కుట్టు తదితర రంగాల్లో 78 వన్ ధన్ వికాస్ కేంద్రాలను (వీడీవీకే) బలోపేతం చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రత్యేక బ్రాండ్, మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తామని ఆయన చెప్పారు. దాదాపు 713 రెవెన్యూ సదస్సులు పూర్తయ్యాయని, 4,660 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని చెప్పారు. జిల్లాలో జాబ్ మేళాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని, స్వర్ణాంధ్ర ఏ2047 కింద పాలు, మాంసం, నిమ్మగడ్డి తదితర అన్ని రంగాల్లో 15 శాతం వృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వెల్లడించారు.

**వాటర్ గ్రిడ్**

.జిల్లాలోని 1987 గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు రూ.1432 కోట్లతో వాటర్ గ్రిడ్ నిర్మాణ ప్రతిపాదనను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రాజెక్టుకు టెండర్లు పిలుస్తామని తెలిపారు. వచ్చే వేసవిలో కొన్ని చోట్ల తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉందని, జిల్లా యంత్రాంగం నీటిని అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.

## యువతలో నైపుణ్యాభివృద్ధి పెంచే దిశగా చర్యలు.



● అర్హత కలిగిన వాలంటీర్లకు ప్రాధాన్యత.

● జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్.

**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్ 31.**ఉపాధి అవకాశాలు కోసం జిల్లా లో యువత కు నైపుణ్యాభివృద్ధి పెంచుకునే విధంగా చర్యలు తీసుకు0టున్నామని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నైపుణ్య అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంపచోడవరం,చింతూరు, మరియు పాడేరు.ఐటీడీఏల పరిధిలోగల అన్ని యువజన శిక్షణ కేంద్రాల ద్వారా డి డి యు జీ.కె.వై పథకం ద్వారా రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని,అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలను పి.ఎం.కె.వి.వై పథకం కింద నాన్ రెసిడెన్షియల్ ట్రైనింగ్ సెంటర్స్ గా నమోదు చేయాలని ఆదేశించారు.అదేవిధంగా సంకల్ప్ పథకంలో భాగంగా అడల్సెంట్ గర్ల్స్, సరెండర్డ్ మావోయిస్టులకు టైలరింగ్ లాంటి ఉపాధి ఆధారిత శిక్షణలను అందించటానికి, వర్క్ ఫ్రమ్ హోం ఉపాధి అవకాశాలు కల్పించడానికి గల అవకాశాలని అధ్యయనం చేయాలని సూచించారు. మూడు ఐటీడీఏల పరిధిలో మెగా జాబ్ మేళాలు నిర్వహించాలని, ప్రతి ఐటీడీఏ పరిధిలో స్కిల్ వర్క్ షాప్స్ నిర్వహించాలని ఐటీడీఏల ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు.వర్క్ ఫ్రమ్ హోం



అవకాశాలలో డిగ్రీ అర్హత కలిగిన వాలంటీర్లకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు.ప్రతి ఐటీడీఏ పరిధిలో జరిగే స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలపై పిఒలు సర్వే చేయాలని, నిరుద్యోగ యువతకు కావాల్సిన కోర్సులను స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలులో చేర్చాలని సూచించారు. ఐటీడీఏల పరిధిలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి నెల సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.ఎంజే అభిషేక్ గౌడ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి డా.పి.రోహిణి, ఎల్డిఎం.మాతు నాయుడు, పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా వి.చిట్టి అబ్బాయ్,జిల్లా వ్యవసాయ అధికారి ఎస్బీస్ నంద్,జిల్లా ఉద్యాన అధికారి రమేష్ కుమార్ రావు,జిల్లా ఉపాధి కల్పనాదికారి ఎ.సంగీత, కమిటీ సభ్యులు,స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది, వర్చ్యువల్ విధానంలో పాడేరు,రంపచోడవరం, చింతూరు.ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు వి. అభిషేక్, కే. సింహాచలం,అపూర్వ భరత్ తదితరులు పాల్గొన్నారు.



## 2025 వ సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ.

● డెమోక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ గ్రామ వార్డు సచివాలయ సంఘం ,సిబ్బందికి

● నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.



**శ్రీకాకుళం, పెన్ పవర్, డిసెంబర్ 31 :**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు క్యాంప్ కార్యాలయంలో యం.పి. రామమోహన్ నా యుడు డెమోక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ గ్రామ వార్డు సచివాలయ సంఘం 2025 వ సంవత్స రం క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు మధ్య వారధిలా నిలుస్తూ ప్రభు త్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల కు చేరవేస్తూ సేవ చేస్తున్నారని రానున్న రోజుల్లో వీరు సేవలను ప్రభుత్వం వినియోగించుకోవడా నికి సిద్ధంగా ఉందని అన్నారు. గ్రామ వార్డు సచి వాలయ వ్యవస్థలో ఎక్కువగా యువకులే ఉ న్నారు వీరి నైపుణ్యా న్ని గుర్తించి వీరి సేవలు ఎలా ప్రభుత్వం విని యోగించుకోవడానికి ఆలోచనలో ఉందని అన్నారు.

ఈ కార్ర్యమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుగు బెల్లి కిరణ్ కుమార్,జిల్లా అధ్యక్షులు రవి సా హు,ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ రావు, ఉపా ధ్యక్షులు రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ రోహిత్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ మొదలుపెట్టిందే ఎన్టీఆర్.

**అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యం.**

**రాష్ట్ర జీసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్.**

**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్ 31.**అల్లూరి జిల్లా అనంతగిరి మండలం కాశీపట్నం.కొత్తూరు పంచాయతీలో మాజీ మంత్రి రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించి వృద్ధులకు వితంతులకు పెన్షన్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నాడు స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వృద్ధుల వికలాంగుల అభ్యున్నతి కోసం నాడు స్వర్గీయ ఎన్టీ రామారావు ఆలోచన విధానమే నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వృద్ధులకు 4000 పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామని వికలాంగులకు 6000 ఒంటరి మహిళలకు 4000 రూపాయలు అలాగే చికిల్ సెల్ఎన్నిమియా వారికి పది వేలు కఠినమైన వ్యాధి అంటే పెరాల్సిస్ వ్యాధి వారికి 15000.వేల రూపాయలు వీడో 4000.రూపాయలు ఇస్తున్నామని నాడు నారా చంద్రబాబు నాయకత్వంలో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసుకున్నామని అభయస్తం ద్వారా మహిళలకు 500 రూపాయలు ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసి పరిపాలన చేశారని భవిష్యత్తులో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడతామని విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అలాగే కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కోరుతున్నానని ఈ



సందర్భంగా జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కుమార్ సచివాలయ సిబ్బంది మండల అధ్యక్షుడు బుజ్జి బాబు ప్రధాన కార్యదర్శి ఆనందరావు క్లస్టర్ ఇన్చార్జిలు జోగులు నిర్మల యూనిట్ ఇన్చార్జిలు లక్ష్మణరావు సుందరరావు దీన్ను సర్పంచ్ జనపరెడ్డి లక్ష్మి మాజీ సర్పంచ్ దేవుడు టీడీపీ నాయకులు వీరమల్లు శివ అంగరయ్య పుష్పనందం ఎర్రి బాబు శ్యామ్ కో ఆప్షన్ సభ్యులు మదీనా కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు





# దోపిడీ దొంగతనం కేసులో ముద్దాయిల అరెస్టు



**విశాఖ క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 31 :**దోపిడీ దొంగతనమును ఛేదించి, ఆరుగురి ముద్దాయిలను అరెస్టు చేసామని పోలీస్ సిబ్బంది పలికారు, వివరాలు ఈ లా ఉన్నాయి

ఫిర్యాదుదారు కర్రి మహేష్ సన్నాఫ్ ఆర్వెచ్ కాలనీ, విశాఖపట్నం సిటీ అతను విశాఖ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సిఎంఎస్ అండ్ ఈడిగా పనిచేస్తున్నాడు. తేది డిసెంబర్ 27 సాయంత్రం డ్యూటీ ముగించుకొని స్కూటీపై తెలుగుతల్లి జంక్షన్ నుండి కూర్మన్నపాలెం ఆర్చ్ వైపు వెళుతుండగా కాలకృత్యాలు నిమిత్తం ఆపగా ఒక గుర్తు తెలియని వ్యక్తి అతనిని వెనుక నుండి సమీపించి, కొట్టి మెడపై కత్తి పట్టుకుని బెదిరించాడు. మరియు మరొక వ్యక్తి వెండి గొలుసును దోచుకున్నాడు. తర్వాత మరో నలుగురు నిందితులు పొదల్లోకి ఈడ్చుకెళ్లి, భౌతికంగా దాడి చేసి, ఫిర్యాదును చేతులతో కొట్టి , అతని వద్ద నుంచి ఫోనేపే ద్వారా మొత్తం రూ.7,250/- ను బలవంతం గా ట్రాన్సాక్షన్ చేయించుకున్నారు. బాధితుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని కోరా రు.

తేది డిసెంబర్ 28,స్టీల్ ప్లాంట్ పి.ఎస్ పరిది లలో కేసు రిపోర్ట్ కావడంతో, విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు కే.లతా మాధురి, డిసిపి క్రైమ్ మరియు మోహన్ రావు, ఏ డి సి పి క్రైమ్ పర్యవేక్షణలో డి.లక్ష్మ ణ రావు , ఏ.సీ.పి-జోన్2 క్రైమ్ సౌత్ సబ్ -డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో 3 స్పెషల్ టీం ను ఏర్పాటు చేయడం జరిగింది.సదరు క్రైమ్ టీం లు ,తమ దర్యాప్తులో భాగం గా సాంకేతిక ఆధారాలు సేకరించి ఉత్తమ ప్రతి భ కనబరచి, ముద్దా యిలు గురించి పూర్తి సమాచారం సేకరించి మంగళవారం ఓల్డ్ ఐస్ ఫ్యాక్టరీ , అగనంపూడి వద్ద 6 గురు ముద్దాయిల ను అరెస్ట్ చేయడం జరిగినది మరియు %=ం%. 5000/- నగదు, సిల్వర్ చైన్ మరియు కత్తి, మొబైలు ఫోన్ వశపరుచు కున్నారు. ముద్దాయిలు గురించి సమాచారం

ముద్దాయిలు అందరూ బాగా చదువుకున్నప్ప టికీ చెడు అలవాట్లకి కి మరియు ఆన్లైన్ గేమ్స్ ఫ్రీ ఫైర్ పబ్జికి అలవాటు పడి సులభంగా డ బ్బులు సంపాదించాలని దురుద్దేశ్యంతో ఒక వ్యక్తి ని కొట్టి



దోపిడి చేసి డబ్బులు లాగుకో వడం జరిగినది విశాఖ ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి

ఎవరయినా ఒంటరిగా వెళ్ళినప్పుడు నిర్మా ణుష్య ప్రదేశం లో జాగ్రత్త గా ఉండాలని పోలీస్ వారి విజ్ఞప్తి. ప్రజలు సంక్రాంతి పండుగ సమీపి స్తునందున షాపింగ్ కి వెళ్లేటప్పుడు బ్యాగ్ మరియు వస్తువులు జాగ్రత్త చూస్కోవాలని అలానే ఊరు లు వెళ్తున్నప్పుడు విలువైన వస్తువులు జాగ్రత్త పరుచుకొని ఎల్ హెచ్ ఎం ఎస్ యాప్ ఇంస్టాల్ చేసుకొని పోలీస్ వారికి తెలియజేయాలని పోలీస్ వారి విజ్ఞప్తి. బ్యాంక్ లాకర్ వున్నవారు, వారి విలువైన వస్తువులని లాకర్ లో బద్రపరుచుకోవలెను.

సీ.సీ.టీవీ కెమెరాస్ ఏర్పాటు చేసుకోవాలని పోలీసు వారి విజ్ఞప్తి.

## గొండెలి పంచాయితీ రెవెన్యూ సదస్సుకు 175.ఫిర్యాదులు.

తాహసిల్దార్ వి. త్రినాథ్ రావు నాయుడు.



**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్ 31.**పాడేరు గొండెలి రెవిన్యూ సదస్సుకు 175 ఫిర్యాదులు అందాయని తాహసిల్దార్ వి. త్రినాధరావు నాయుడు పేర్కొన్నారు.మంగళవారం గొండెలి పంచాయితీ కేంద్రంలో మంగళవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పారు.మ్యూటేశన్లు, భూ సరిహద్దులు,

భూ తగాదాలపై అధికంగా ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పారు. ప్రతి సమస్యను పరిష్కరించి భూ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. అదేవిధంగా భూముల ఆక్రములను తొలగిస్తామని పేర్కొన్నారు.రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలతో సమస్యలు పరిష్కారం...

తాసిల్దార్ ఏ.వేణుగోపాల్....





**నాతవరం పెన్ పవర్ (డిసెంబర్ 31):** రైతుల భూసంబంధ సమస్యలు పరిష్కారమే గ్రామ రెవెన్యూ సభల లక్ష్యమని మండల తాసిల్దార్ వేణుగోపాల్ అన్నారు. మంగళవారం మండలంలో గల పీఎన్డి పాలెం గ్రామంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ గ్రామసభలో నిర్వహిస్తుందని వాటిని రైతులు సద్వినియం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ సదస్సుల ద్వారా భూ సమస్యలు,సర్వే సమస్యలు, భూ వివాదాలు తదితర సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి వేమల శివ,స్థానిక సర్పంచ్ వెలగాడ కొండబాబు,ఎక్స్ ఎంపీటీసీ కాసేపు నూకరాజు, మాజీ డైరెక్టర్ సత్తిబాబు, గ్రామ వార్డు సచివాలయ సర్వేర్లు, వెలగాడ నాయుడు, రైతులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులను ఆదుకోవడానికి నోటు

- పుస్తకాలను స్వచ్ఛందంగా అందజేయవచ్చు
- శుభాకాంక్షలు తెలిపేందుకు బొకేలు, పండ్లు తీసుకురావొద్దు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అభ్యర్థన

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, డిసెం బర్ 31 :**నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా తనను కలిసేందుకు, శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చేవారు సంప్రదాయ గ్రీటింగ్ మాధ్యమాలైన పూల బొకేలు, పండ్లు, కేకులు, స్వీట్లు, ఇతర బహుమతులు తీసుకురావొద్దని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అభ్య ర్థించారు. దేశ మాజీ ప్రధాని మృతికి సంతాపం గా భావించి అధికారులు, సిబ్బంది ఈ మేరకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఎవరై నా ఇవ్వాలనుకుంటే నిరుపేద విద్యార్థులను ఆదుకోవడానికి నోటు పుస్తకాలను స్వచ్ఛం దంగా అందజేయవచ్చని స్పష్టం చేశారు. ఈ ఆలోచనాత్మకమైన ప్రక్రియను అవలంబించడం ద్వారా, జిల్లాలోని అనేక నిరుపేదల మోములో సంతోషం, చిరునవ్వులు నింపుతూ సమాజాని కి ఆదర్శంగా నిలుద్దామని ఈ సందర్భంగా కలెక్ట ర్ పిలుపునిచ్చారు. సహకారం పూర్తిగా స్వచ్ఛం దమైనదని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్.. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.



## మున్సిపాలిటీ ఎక్స్ అఫిషియో మెంబర్ గా అయ్యన్న ప్రమాణ స్వీకారం





**నర్సీపట్నం, పెన్ పవర్ (డిశెంబర్ 31) :**నర్సీపట్నం మున్సిపాలిటీ ఎక్స్ అఫిషియో సభ్యుడుగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మంగళవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. మూడురోజుల క్రితం బడ్జెట్ సమావేశం నోటీసు ఇచ్చినప్పటికీ, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప దినాలు ఉన్నందున బడ్జెట్ వాయిదా వేయాలంటూ ఛైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి కమీషనర్ కు లేఖ రాశారు. మున్సిపల్ చైర్మన్ తో పాటు వైసిపి సభ్యులు ఎవరూ సమావేశానికి హాజరుకాలేదు. కమీషనర్ జంపా సురేంద్ర, ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడుతో ఎక్స్ అఫిషియో సభ్యుడుగా ప్రమాణస్వీకారం చేయించారు.

సభ ప్రారంభంలో మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించి, మౌనం పాటించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మున్సిపాలిటీలో కూటమి మెజార్టీ పెరిగిందన్నారు. తను ఎంపీగా పని చేసిన కాలంలో మన్మోహన్ సింగ్ ఫైనాన్స్ మినిస్టర్ గా ఉన్న సందర్భాలను గుర్తు చేశారు. మన్మోహన్ సాధారణ జీవితం గడిపేవారన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వల్లే రూపాయి విలువ పెరిగిందని అన్నారు. బడ్జెట్ మీటింగ్ నిర్వహణకు నోటీసు ఇచ్చిన తరువాత, రద్దు చేయడానికి తగిన కారణం ఉండాలని వ్యాఖ్యానించారు. కోరం ఉంటే చైర్మన్ లేకపోయినా మీటింగ్ నిర్వహించవచ్చని, మున్సిపల్ చట్టాలపై తనకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. బడ్జెట్ ప్రకారం నిధులు వ్యయం చేయాలని, ఇంత ముఖ్యమైన సమావేశాన్ని ఇష్టారాజ్యంగా రద్దు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. దీనిపై ప్రభుత్వానికి రిపోర్టు పంపించి తగిన చర్యలు



తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. మున్సిపాలిటీకి ఇప్పటివరకు రూ. 14 కోట్ల 11లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అన్ని వార్డులకు నిధులు పార్టీలకు అతీతంగా కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ. 10 కోట్లు మంజూరయ్యాయని, ఈ నిధులతో పనులు పూర్తి చేయాలని సూచించారు. విఎంఆర్డీయే నిదులు 4కోట్ల 11లక్షలతో సిసి రోడ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరిలో మరో రూ. 5 కోట్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ ప్రజలు ఇచ్చిన మెజార్టీకి కృతజ్ఞతగా అన్ని వార్డుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని స్పీకర్ హామీ ఇచ్చారు. అయితే ఈ సమావేశానికి వైసిపి సభ్యులందరూ హాజరు కానప్పటికీ, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొలుసు నర్సింహమూర్తి హాజరవడం కొసమెరుపు. దీంతో వీరు జనసేన పార్టీలో చేరుతారనే ప్రచారం ఊపందుకుంది.

## అల్లూరి జిల్లాలో డీలర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం.

సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్.





**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్ 31.**అల్లూరి సీతారామ రాజు జిల్లా, పాడేరు డివిజన్ పరిధిలో చౌకధరల దుకాణాలకు సంబంధించి డీలరు రాజీనామా లేదా మరణము లేదా రేషను కార్డుల సర్దుబాటు వలన క్రొత్తగా ఏర్పడిన డీలర్ ఖాళీలను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు గుర్తించిన 30 ఖాళీలను శాశ్వత ప్రాతిపదికన డీలర్లను నియమించుటకు మంగళవారం నోటిఫికేషన్ జారీ చేయడ0 జరిగిందన్నారు.సదరు డీలర్ల ఎంపిక వ్రాత పరీక్ష లేదా ఇంటర్వ్యూలు ద్వారా జరుగుతుందని,అర్హత,ఆసక్తి గల అభ్యర్థులు నోటిఫికేషన్ లో పొందుపరచిన నిబంధనలకు లోబడి తమ దరఖాస్తులను సంబంధిత తహశీల్దారు వారి కార్యాలయం నందు లేదా పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయం లో జనవరి 15.వ తేదీ సాయంత్రం 5.00 గం.లోగా నేరుగా అందచేయవలెనని సూచించారు.నోటిఫికేషన్ వివరములు దరఖాస్తు కావలసిన వారు సంబంధిత తహశీల్దారు వారి కార్యాలయములో పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయములో కార్యాలయపు పని వేళలలో పొందవచ్చునని వివరించారు.

## ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న ఘటనలపై బాధ్యులు ఎవరు?????

- యజమాన్యమా,అధికారుల పర్యవేక్షణ లోపమా???
- గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు ప్రభు మండిపాటు.



**పాడేరు, పెన్ పవర్ డిసెంబర్31.**జి.మాడుగుల మండల కేంద్రంలో గాంధీనగరం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఘటన కారణంగా ఎంతో మంది తల్లిదండ్రులకు ఆందోళనకరంగా మారిందని గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ప్రభు ఆవేదన వ్యక్తం చేశారు అదే నెల పాడేరు మండలం నడిబొడ్డులో ఉన్నటువంటి ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థిని పై అత్యాచార ఘటన మరవకముందే జి.మాడుగుల మండలంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఘటన ఎంతో దురదృష్టకరమని ప్రభు తన బాధను వ్యక్తం చేశారు.

ఈ ఘటనలకు బాధ్యులు ఎవరని,యాజమాన్యం నిర్లక్ష్యానికి కారణమా లేదా ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ లోపమా అనే ప్రశ్న అందరిలో వెంటాడుతుందన్నారు. విద్యార్థి సంఘ నాయకులుగా ఉన్నప్పుడు వరుస విద్యార్థుల మరణాలపై అనేకమార్లు ఐటిడిఏ పిఓ కి వినతి పత్ర రూపంలో,దీక్షలు,ధర్నాలు రూపంలో తమ గోడుని విన్నవించుకున్నామని కానీ అధికారులు స్పందించకపోవడం చాలా దురదృష్టకారామని ప్రభు చెప్పారు. వసతి గృహాలలో కనీస మౌలిక సదుపాయాలు త్రాగునీరు,మరుగుదొడ్లు కొన్నిచోట్ల లేకపోవడం బాధాకరమని మెను చార్జెస్ పెంచాలని వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు విద్యార్థులు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని చెప్పడం జరిగింది.వసతి గృహాలలో హెల్త్ చెకప్ లు,హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వసతి గృహాలలో సరిపడే ప్రహరీ గోడలు కూడా నిర్మించాలని వసతి గృహాలో ఉండే విద్యార్థులకు హెల్త్ అసిస్టెంట్లు నియమించాలని ప్రాధేయ పడ్డామని కోరారు ఇప్పుడేమో అత్యాచార ఘటనలు జరుగుతున్న వసతి గృహాలలో వాచ్మెన్ నియమించాలని ఎమ్మెల్యే కోరిన రిక్రూట్మెంట్ లేదని చెప్పడం ఎంతగానో బాధాకరమైన ఈ అన్నిటికీ ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపమని ప్రభు ప్రధానమైన డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో యజమాన్యం నిర్లక్ష్యం మరింత ఎక్కువగా ఉందని తమ తప్పుల్ని కప్పిపుచ్చుకోవడం కోసం అనేక ఆరాటం పడుతున్నారని గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు ప్రభు ఆవేదన వ్యక్తం చేశారు..

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ నడిగట్ల రాజు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్31:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండ పంచాయతీలో కుమ్మరి తోట గ్రామం వద్ద పంచాయతీరాజ్ శాఖ నిధులతో సుమారు రెండు లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు, ఎంపీటీసీ మాడి రామన్న కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ దారకొండ పంచాయతీలో విడతల వారీగా అన్ని గ్రామాలకు సిసి రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కిల్లో ఆంజనేయులు, కొట్టాకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో మార్చి లోగా 3 లక్షల పనిదినాలు కల్పించాలి...!

- ఎన్ ఆర్ జి ఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డి వి విద్యాసాగర్ ఆదేశాలు.



**కొయ్యూరు,పెన్ పవర్ డిసెంబర్ 31:** ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ పనుల్లో మార్చి నెలాఖరునాటికి 3 లక్షల పనిదినాలు కల్పించాలని ఎన్ ఆర్ జి ఎస్ ప్రాజెక్టు డైరక్టర్ డి వి విద్యా సాగర్ అన్నారు. మండలంలోని చేపడుతున్న వివిధ పథకాల పనులను మంగళవారం పి డి విద్యాసాగర్, ఎంపీడీవో ప్రసాద్, ఏపిఓ శ్రీనివాస్ లు పరిశీలించారు. చిట్టింపాడు, గదబపాలెం పంచాయితీల్లో గిరి రైతులు సాగుచేస్తున్న పామాయిల్, హార్టికల్చల్, ఇతర పథకాలతో చేపట్టే పనులను, తోటలను పి డి పరిశీలించారు. పలు భూముల్లో రైతులు పండించే తోటలను తనిఖీ చేసిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయా రైతులకు పి డి పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక ఎన్ ఆర్ జి ఎస్ కార్యాలయంలో సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పి డి మాట్లాడుతూ... ప్రజలకు గ్రామాల్లో కల్పించే పలు అభివృద్ధి పనులైన భూముల సదును చేయటం, గట్ల నిర్మాణం తదితర వాటిని కల్పిస్తూ మార్చి నెలాఖరు లోగా వంద మంది రైతులతో పూర్తి చేయించాలని ఆదేశించారు. కొంతకాలంగా ఖాళీ ఏర్పడిన చిడిపాలెం వి ఆర్ పి పోస్టు భర్తీ చేయాలని కోరగా త్వరలోనే భర్తీ చేస్తామన్నారు. ప్రతి ఉపాధి కూలీ కి సరాసరి రోజు వారీ 300 రూపాయిలు వేతనం పడేలా పనులు చేయించాలని పి డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, ఏపిఓ శ్రీనివాస్, టి ఏ లు ప్రసాద్, వెంకట, లక్ష్మణ, సుబ్బరావు, తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమల్లో కూటమి ప్రభుత్వం .. ముందుగానే పింఛన్ల పంపిణీ...!



**కొయ్యూరు,పెన్ పవర్ డిసెంబర్ 31:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చడం తూ. చా తప్పక అమలు చేసే పింఛన్ల పంపిణీ మూడో సారి ముందుగానే పంపిణీ చేయటం ముఖ్యమంత్రి చంద్రబాబు చలవేనని టీడీపీ సర్పంచ్ పీట సింహాచలం అన్నారు. మండలంలోని రాజేంద్రపాలెంలో మంగళవారం కొత్తగా మంజూరు అయిన పీట హర్షవర్ధన్, పప్పుల అలన్య పదివేల రూపాయలు చొప్పున కూటమి నాయకులు వరహాలబాబు, మెడి బోయిన చక్రరావు, సాగిన బుజ్జిబాబూ, భావన ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ, జనసేన, టీడీపీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవిన్యూ శాఖ అండదండాలతో అక్రమ బినామినిర్మానాలు.





బినామీ నిర్మాణాలకు సహాయ సహకార అందిస్తున్న స్థానిక పాలకులు.

**అరకులోయ పెన్ పవర్ 31:** అరకులోయ మండలంలో పద్మాపురం మేజర్ పంచాయతీ ఎండపల్లి వలస గ్రామములో గురుకుల బాలికల పాఠశాల, కస్తూరిబా బాలికల ఆశ్రమ పాఠశాల రహదారిలో సాయినాథ్ ఇన్ హొటల్ రెస్టారెంట్ సమీపంలో బినామీ అక్రమ నిర్మాణం నిర్మిస్తున్నారని స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, దీనికి స్థానిక రెవిన్యూ వీఆర్వో అండదండలతో అనుమతి లేని నూతన నిర్మాణం చేపడుతున్నారని స్థానిక గిరిజనులుగా గగ్గోలు పెడుతున్నారు. అలాగే ఎండపల్లి వలస గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలోనే ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా బహుళ అంతస్తు నిర్మాణం చేపడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలోనే ప్రభుత్వాలుమతి లేని అక్రమ బినామీ నిర్మాణాలు నిర్మిస్తూ ఉంటే గ్రామపంచాయతీ అధికారులు, స్థానిక పాలకులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. గురుకుల పాఠశాల రహదారి సాయినాథ్ రిసార్ట్ సమీపంలో గిరిజననేతరుడైన ఓ కిరాణా పాన్ షాప్ వ్యాపారుడు అక్రమంగా అన్యాయంగా అక్రమ బినామీ నిర్మాణం చేపడుతున్నారని స్థానిక వీఆర్వో సాయ సహకారం అందిస్తున్నారని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, పద్మాపురం మేజర్ పంచాయతీ ఎండపల్లి వలస గ్రామంలో అక్రమ,బినామీ భవనం నిర్మాణం చేపడుతున్నారని అయితే పంచాయతీ స్థానిక పాలకులు అధికారులు సైతం గిరిజననేతరులకు అక్రమ నిర్మాణని ప్రోత్సహిస్తున్నారని గ్రామ పంచాయితీ ఆదాయానికి గండి కొడుతున్నారని పద్మాపురం పంచాయతీ స్థానిక గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అయితే ఎండపల్లి వలసలో అక్రమ నిర్మాణాలు ఈ మధ్యకాలంలో ఎక్కువ అయ్యాయని మండలంలో ఎక్కడ లేనంత విధంగా గిరిజననేతరులు ఎండపల్లి వలసలు అక్రమ భవన నిర్మాణాలు బినామీ భవన నిర్మాణాలు చేపడుతున్నారని స్థానిక గిరిజనులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు, ఎండపల్లి వలస గిరిజననేతరులు అక్రమ బినామీ భవన నిర్మాణాలు చేపట్టడానికి ముఖ్య స్థానిక రెవెన్యూ అధికారులేనని అలాగే స్థానిక పాలకుల ప్రోత్సాహంతోనే గిరిజననేతరులు అక్రమంగా అన్యాయంగా బినామీ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానిక గిరిజనులు ఆరోపిస్తున్నారు, పంచాయితీ అనుమతుల పేరుతో గ్రామపంచాయతీ అధికారులు, స్థానిక పాలకులు గిరిజననేతరులతో కుమ్మక్కై పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారని స్థానిక గిరిజనులు ఆరోపణలు గుప్పిస్తున్నారు, గిరిజన నేతరులు నిర్మిస్తున్న నిర్మాణాలపై తక్షణమే చర్యలు చేపట్టాలని, మండల స్థాయి రెవిన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని లేనిపక్షంలో జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానిక గిరిజనులు హెచ్చరిస్తున్నారు.

## పెన్ పవర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన టిడిపి,బిజెపి నాయకులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రాల్లో పెన్ పవర్ పత్రిక యొక్క 2025వ సంవత్సర క్యాలెండర్ ను మండల టిడిపి అధ్యక్షులు ముక్కలి రమేష్, మండల బిజెపి అధ్యక్షులు కాకూరు శేఖర్ ఆధ్వర్యంలో జీకే విధి ఎంపిటిసి రీమేల రాజేశ్వరి, అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించడం మన హక్కు నినాదంతో ప్రజలు సమస్యలు వెలికిస్తున్న పెన్ పవర్ పత్రిక భవిష్యత్తులో ప్రజల సమస్యలను మరింత బాగా వెలికి తీసి ప్రజల పక్షాన నిలబడాలని అన్నారు. పార్టీలకు అతీతంగా వార్తలు రాస్తూ ప్రజల పక్షాన ఉన్న పెన్ పవర్ పత్రికా యాజమాన్యానికి, పాఠకులకు ప్రజాప్రతినిధులకు అధికారులకు, 2025 సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రిమలపాల్, బాలయ్య పడాల్ మరియు పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా లో నకిలీ సరుకులు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు.





- వసతి గృహాలకు సరుకులు సరఫరా చేసే వారిపై నిఘా.
- గృహాలకు త్వర తగిన నీటి సదుపాయం కల్పించాలి.
- నాణ్యత ప్రమాణాలు పాటించిన టెండర్లుదారులకు నోటీసులు.
- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్.

**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్ 31.** అల్లూరి జిల్లా లో వారపు సంతలలో నకిలీ సరుకులు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ విసి హాలు నుండి వివిధ శాఖల కార్యకలాపాలపై సమీక్షించిన కలెక్టర్ ఆహార భద్రత శాఖను సమీక్షిస్తూ, స్టేక్ హోల్డర్స్ తో సమావేశాలు నిర్వహించి నకిలీ సరుకులు, సబ్ స్టాండర్డ్ సరుకులు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వసతి గృహాలకు సరుకులు సరఫరా చేసే వారిపై కూడా నిఘా పెట్టాలని, నాణ్యత ప్రమాణాలు పాటించని టెండరుదార్లకు నోటీసులు జారీ చేసి బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని వీలైనన్ని ఎక్కువ తనిఖీలు నిర్వహించాలన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ సమీక్షలో ఎన్.సి.డిసి.డి సర్వేలో వెనుకబడి ఉండటానికి గల కారణాలను ఆరా తీసిన కలెక్టర్ సర్వే వేగవంతం చేయాలని, సిగ్నల్ లేని గ్రామాలను గుర్తించి నివేదిస్తే అఫ్ లైన్ అవకాశం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఆర్ సి హెచ్ పోర్టల్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, గర్భిణీలు, శిశువుల నమోదు తప్పనిసరిగా చేపట్టాలని ఆదేశించారు. సికిల్ సెల్ నీమియా కార్డులు త్వరితగతిన పంపిణీ చేయాలన్నారు. పలు గ్రామాలలో శిశువులకు పసర మందులు ఇస్తున్నందు శిశు మరణాలు సంభవిస్తున్నాయని కొందరు మెడికల్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా కలెక్టర్ స్పందిస్తూ పసర మందుల పై అధ్యయనం చేయాలని ఆదేశించారు. అందుకు ఆసుపత్రి పర్యవేక్షకులు, మెడికల్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ ను ఆదేశించారు.

జిల్లా పంచాయతి అధికారి సమీక్షలో స్వర్ణ పంచాయత్ కింద ఇంటి పన్నులను 99 శాతం పైగా ఆన్లైన్ చేయటం పట్ల అభినందించిన కలెక్టర్ క్లోరినేషన్, ట్యాంక్ ల శుభ్రతలో పాడేరు డివిజన్ ఫరిధిలో తక్కువ శాతం మాత్రమె చేయటం జరిగిందని, త్వరితగతిన క్లోరినేషన్, ట్యాంక్ ల శుభ్రత పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి ఎడారి జనవరి రెండవ తేదీన చట్ట ప్రకారం జరగవలసిన గ్రామ సభలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జేజేఎం అమలును సమీక్షిస్తూ జిల్లలో రూ.300 కోట్లతో 4,547 పనులు మంజూరయ్యాయని, వాటిలో రూ.143.84 కోట్లతో 3,362 పనులు పూర్తీ చేయడం జరిగిందని, మిగిలిన 1185 పనులు ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. తాగు నీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ఇంటింటి కొళాయి కనెక్షన్లలో నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు. అదేవిధంగా 2,38,319 గృహాలకు గాను 1,20931 గృహాలకు ఇంటింటి తాగు నీటి సౌకర్యం కల్పించడం జరిగిందని, మిగిలిన 1,17,388 గృహాలకు త్వరితగతిన నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. రిజర్వాయర్ల ద్వారా నీటి లభ్యతకు అనుకూల ప్రాంతాలను, ఊట నీటిని సరఫరా చేయడానికి గల అనుకూలతలను గుర్తించి డిపిఆర్ తయారు చేయాలన్నారు. జిల్లా నైపున్యాభివృద్ధి సంస్థ ద్వారా స్థానికులకు మోటారు మరమ్మత్తులపై శిక్షణ ఇచ్చి ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేయించాలని సూచించారు.

ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. జమాల్ బాష, డిపిఓ లవ రాజు, గిరిజన సంక్షేమ డిడి ఎల్.రజని,
ఆర్ డబ్ల్యు ఎస్ ఇఇ జవహర్ కుమార్, ఫుడ్ సేఫ్టీ అధికారి, వర్చువల్ విధానంలో పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు వి.అభిషేక్, కే. సింహాచలం, అపూర్వ భరత్ తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్లు పంపిణీ చేసిన మహమ్మద్ రఫీ





**గాజువాక పెన్ పవర్ డిసెంబర్ 31:** మహా విశాఖ నగరపాలక సంస్థ 66 వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . డిసెంబర్ 31 వ తారీఖున ఉదయం 5 గంటల నుండి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం టిడిపి శ్రేణులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం అజిమాబాద్, ఇందిరా కాలనీ, సీతారాం నగర్, శివాజీ నగర్, బిసి రోడ్, కైలాష్ నగర్, నవాబు నగర్ ప్రాంతంలో పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా 66 వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ మొహమ్మద్ ముర్తజ 66 వార్డ్ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్
చేతుల మీదుగా పెన్షన్ లబ్ధిదారులకు నగదు పంపిణీ చేశారు . వార్డు జనసేన అధ్యక్షుడు పి వెంకటరమణ మాజీ కౌన్సిలర్ లంక లత, చెరుకూరి నాగేశ్వరావు, వాసు, వినాయక హౌస్ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన సభ్యులు మరియు కూటమి నాయకులందరూ పాల్గొన్నారు.

## పెన్ పవర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జనసేన పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఇమ్మానియేల్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్31:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ పంచాయతీ కేంద్రంలో జనసేన పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ కొయ్యం ఇమ్మానుయేలు( సిద్దు ) పెన్ పవర్ పత్రిక యొక్క 2025వ సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రశ్నించటం మన హక్కు నినాదంతో వెలువడుతున్న పెన్ పవర్ పత్రిక ప్రజల మన్ననలు పొందుతుందని, భవిష్యత్తులో ప్రజల పక్షాన మరింత బాగా నిలబడి ప్రజా సమస్యలను వెలికి తీసి మరింత మంచి ప్రాచుర్యాన్ని పొందాలని అన్నారు. ఈ సందర్భంగా పెన్ పవర్ పత్రిక యొక్క యాజమాన్యానికి, పత్రికా సోదరులకు, ప్రజలకు ప్రజాప్రతినిధులకు, జనసేన పార్టీ నాయకులకు అభిమానులకు, ప్రభుత్వానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్ పవర్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.



## పెన్ పవర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన వైసిపి నేతలు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 31:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో పెన్ పవర్ పత్రిక యొక్క 2025వ సంవత్సర క్యాలెండర్ ను వైసిపి నేతలు ఆవిష్కరించారు. పిఎసిఎస్ మాజీ చైర్మన్ వంతల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కో ఆప్షన్ సభ్యులు దావూద్ ఇతర వైసిపి నేతలు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, వైసిపి నాయకులకు, వైసిపి ప్రజా ప్రతినిధులకు అధికారులకు , శ్రేయోభిలాషులకు, అభిమానులకు, మీడియా మిత్రులకు 2025వ సంవత్సర నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బోయిన వెంకట్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పెన్ పవర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపిటిసి పసుపులేటి నాగమణి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 31:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం గూడెం కాలనీలో జీకే వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి పెన్ పవర్ పత్రిక యొక్క 2025 వ సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలను వెలికితీస్తూ, అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలిసేలా కథనాలు రాస్తున్న పెన్ పవర్ పత్రికా యాజమాన్యానికి, ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు 2025వ సంవత్సర నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని,2025వ సంవత్సర పెన్ పవర్ క్యాలెండర్ ను ఆవిష్కరించటం ఆనందంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో గూడెం కొత్తవీధి మండల విలేకరుల సంఘం అధ్యక్షులు సాయం రమణ, పెన్ పవర్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే ప్లాంట్ పరిరక్షణ



**గాజువాక: పెన్ పవర్ డిసెంబర్ 31:**విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది అని టీఎన్టీయూసీ రాష్ట్ర నాయకుడు విళ్ళా రామ్మోహన్ కుమార్ అన్నారు.కష్టాల నుంచి ప్లాంట్ ను రక్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే వామపక్షాలు,వైసీపీ నేతలు అర్ధరహితమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.పాత గాజువాక తెదేపా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎంపీ భరత్ ను కలిసి ప్లాంటు పరిరక్షణ విషయమై చర్చిస్తే దానిని వేరే కోణంలో చూపిస్తూ విమర్శలు చేశారని ఇది సరైన విధానం కాదు అని పేర్కొన్నారు.ఎంపీ భరత్,రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులు ప్లాంట్ విషయమై పలు మార్లు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడారని అలాంటి నేతలపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు.సమావేశంలో నాయకులు ఉగ్రం, దేముడు, సత్యనారాయణ, అప్పారావు, రాజు, అప్పారావు, దేముడు తదితరులు పాల్గొన్నారు.

## బొంతువలస ఘాటీలో ద్విచక్ర వాహన ప్రమాదం

**ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు**










**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 31:**అల్లూరి సీతారామరాజు జిల్లా పెదవలస పంచాయతీలోని బొంతువలస ఘాటీలో డిసెంబర్ నెలలో అనేక రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. డిసెంబర్ 31వ తేదీ 2024వ సంవత్సర చివరి దినమున బొంతువలస ఘాటీలో ఇద్దరు యువకులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడటంతో ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. వంతల దాసు, వంతల రాజు కితాబు నుండి బొంతవలస వెళుతుండగా గత సంవత్సరం జీపు ప్రమాదం జరిగినచోట బైకు అదుపుతప్పటంతో ప్రమాదం సంభవించినట్లు తెలిపారు. ప్రమాదం జరిగి గాయాలపాలై ఉన్న యువకులను ఆ ప్రాంతంలో కాపీ తోటల్లో కాపీ పళ్ళు ఎరుతున్న రైతులు గమనించి అంబులెన్స్ కు ఫోన్ చేశారు. దీంతో పెదవలస ప్రాథమిక ఆసుపత్రిలో ఉన్న బైక్ అంబులెన్స్ ద్వారా రైడర్ జోరంగి గాంధీ క్షతగాత్రులను ఆసుపత్రికి చేర్పించారు. వీరికి ప్రస్తుతం పెదవలస ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేశారు.ఈ ప్రమాదంపై మరింత పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. బొంతువలస ఘాటీలో గత కొన్ని రోజులుగా భారీ ప్రమాదాలు సంభవిస్తూ ఉన్నాయి. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టిని పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# గంగుల గెడ్డ, ఎర్రి గెడ్డలను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం పెన్ పవర్ డిసెంబర్ 31:** నగరంలోని ప్రధాన గెడ్డలలోని వ్యర్థాలను యుద్ధ
ప్రాతిపదికన తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ జోన్-5 పరిధిలో గల గంగుల గెడ్డ, ఎర్రి గెడ్డలను జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.శివప్రసాదరాజు తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు వద్ద సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ సమీపంలోని కలుస్తున్న గంగుల గెడ్డ, ఎర్రిగెడ్డలోని వ్యర్థాల వెలిగితీత పనులను పరిశీలించామని తెలిపారు. పోర్టు వద్ద నిర్వహిస్తున్న ఎర్రిగెడ్డ, గంగులు గెడ్డ వద్ద వ్యర్థాలను, సిల్టు వెలికితీసిన పిదప ఆ వ్యర్థాలును పొడిబారిన వెంటనే కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలించాలని ప్రధాని ఇంజనీరును ఆదేశించారు. పోర్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగులు గెడ్డలోని వ్యర్థాలు ఫ్లోటింగ్ ట్రేష్ బారీయర్ల ద్వారా జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. ఎర్రి గెడ్డలోని వ్యర్థాలు తొలగించు విధానాన్ని పరిశీలించి ఫ్లోటింగ్ ట్రేష్ బారీయర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎర్రిగెడ్డ సమీపంలో పోర్టుకు సంబంధించిన ట్రైన్ ట్రాక్ వద్ద వ్యర్థాలు నిలిచిపోయి వున్నందున పోర్ట్ అథారిటీ వారికి లేఖ రాసి వాటిని శుభ్రపరిచే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యర్థాలు వలన భూమి, వాయు కాలుష్యం ఏర్పడి దుర్వాసన రాకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. అలాగే గెడ్డల్లో తీసిన సిల్ట్ ను పొడిబారిన వెంటనే తరలించాలన్నారు. గెడ్డలో అధికంగా ప్లాస్టిక్ వ్యర్థాలు వస్తున్నాయని జనవరి 1వ తేదీ నుండి నగరంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించడమైనదని, ఇకపై గెడ్డల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ రహిత విశాఖను అభివృద్ధిపరచాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డా. నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజినీరు సంపత్ కుమార్, కార్యనిర్వాహక ఇంజినీర్లు తారాప్రసన్న, చిరంజీవి, ఎ.ఎమ్.ఒ.హెచ్. డా. సునీల్ కుమార్, పోర్ట్ సహాయక ఇంజినీరు కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.పౌర సంబంధాల అధికారి జివిఎంసి

## మండల ప్రజా పరిషత్ ఏవో రవీంద్ర పదవీ విరమణ





**ఎంపీపీ కోరాబు అనూష దేవి**

**జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య.**

**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 31 :-** చింతపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో
ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరిగా ఉంటుందని స్థానిక ఎంపీపీ కోరబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. శ్రీనివాసరావు అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయ ఏవో ఆకోజు రవీంద్ర పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అన్నారు. పలు ప్రాంతాలలో పని చేస్తూ, కుటుంబానికి కూడా ప్రాధాన్యతనిస్తూ ఏవో రవీంద్ర అందించిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే వ్యక్తి రవీంద్ర అన్నారు. మనం చేసే మంచి మనకు జీవితాంతం తోడుగా ఉంటుందని, ఏవో రవీంద్ర సఫలీకృతులు అయ్యారన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది, కుటుంబసభ్యులు,పుష్పగుచ్చాలు దుస్సాలులతో రవీంద్ర దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శారద, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, ఎంపీటీసీ లు, సర్పంచులు, పంచాయతీ. కార్యదర్శులు పాల్గొన్నారు.

## పెన్ పవర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సర్పంచులు







- **నూతన సంవత్సరంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 31:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో పలువురు సర్పంచులు పెన్ పవర్ పత్రిక యొక్క 2025వ సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. సంకాడ సర్పంచ్ దేశగిరి నాగులమ్మ, దేవరపల్లి సర్పంచ్ సిరి బాల బుచ్చిబాబు,లకవరపుపేట సర్పంచ్ కంకిపాటి వీరేంద్రప్రసాద్ పెన్ పవర్ క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలను వెలికి తీయడంలో పెన్ పవర్ పత్రిక ముందు ఉంటుందని, అందుకు పెన్ పవర్ పత్రిక యాజమాన్యానికి, పత్రిక విలేకరులకు అభినందిస్తున్నామని అన్నారు. అలాగే ఈ నూతన సంవత్సరంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు, ప్రజలు, పాఠకులు, అందరూ సుభిక్షంగా ఉండాలని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్ పవర్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం కొత్త సంవత్సరంలో అభివృద్ధి,

- సంక్షేమాలను కొత్త పుంతలు తొక్కిస్తాం.
- తెదేపా మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు పూర్ణ చంద్రరావు, లక్ష్మణ్, నాగభూషణం, ఆనంద్.



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 31:-** ప్రతి ఇంటా పండగ వాతావరణాన్ని కలుగ జేయడమే గాక ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అభివృద్ధితో పాటు సంక్షేమ ఫలాలు అందించేందుకు దోహద పడుతుందని తెదేపా మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు కిలో పూర్ణ చంద్రరావు, ఆంద్రాబు లక్ష్మణ్, అరకు పార్లమెంట్ బీ సీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు లు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి శర వేగంగా జరుగుతోందన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలలో అభివృద్ధితో పాటు సంక్షేమం కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. 2024 ఏడాదిలో చోటు చేసుకున్న కష్టనష్టాలను 2025 లో అధిగమించి అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ఎన్డీయే కూటమి ప్రభుత్వాలు ముందుకు దూసుకువెళ్ళే పరిస్థితి ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పెన్ పవర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన వైస్ ఎంపీపీ ఆనంద్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 31:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ కేంద్రంలో పెన్ పవర్ పత్రిక యొక్క 2025వ సంవత్సర క్యాలెండర్ ను వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రభుత్వానికి ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అధికారులకు పత్రికా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ప్రశ్నించడం మన హక్కు నినాదంతో వెలువడుతున్న పెన్ పవర్ పత్రిక యొక్క క్యాలెండర్ను అవిష్కరించటం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు లమ్మసింగి రమేష్,పెన్ పవర్ పత్రిక రిపోర్టర్ మాదిరి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంపై రైతులు అవగాహన కలిగి ఉండాలి:- మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు.



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 31:-** పొలం పిలుస్తుంది కార్యక్రమంతో రైతులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఎర్రబొమ్మల పంచాయతీ కొండవంచుల, రోలంగి తదితర గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు భూసార పరీక్షలు, రైతు రిజిస్ట్రీ, సున్నా వడ్డీ పంట రుణాలు, ప్రకృతి వ్యవసాయ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం పై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా చేపడుతున్న భూసార పరీక్షలు, ప్రకృతి వ్యవసాయం, సున్నా వడ్డీ పంట రుణాలు, రైతు రిజిస్ట్రేషన్ తదితర వాటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# అనకాపల్లి పోలీస్ శాఖలో సమర్థవంతమైన సిబ్బంది పనితీరు

## మెరుగైన పోలీసింగ్ తో నేరాల తగ్గుదల

## జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపిఎస్

**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 31 :** అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖలో సమర్ధవంతమైన సిబ్బంది పనితీరు, మెరుగైన పోలీసింగ్ తో నేరాల తగ్గుదల అయిందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్ తెలిపారు. 2024 వ సంవత్సరంలో అనకాపల్లి జిల్లా పోలీసుశాఖ సాధించిన ప్రగతి, పోలీసులు చేధించిన కేసుల వివరాలను వెల్లడించేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డిసెంబరు 31వ తేదీన వార్షిక నివేదిక విడుదల చేయడమైనదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా పోలీసులు పాఠశాల, కళాశాల విద్యార్థులకు పోలీసు సంచార ప్రచార రథం ద్వారా పోక్సో చట్టం, మహిళా చట్టాలు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, తదితర అంశాలపై వీడియోలు ప్రదర్శించి అవగాహన కల్పిస్తూ మరియు మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే దుష్పరిణామాలు గూర్చి అలాగే సైబర్ క్రైమ్స్ తదితర నేరాలపై యువతకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. అపహరింపబడిన, పోగొట్టుకున్న మొబైల్ ఫోనులను తిరిగి కనుగొనేందుకు ఫిర్యాదుదారులు పోలీసు స్టేషనుల చుట్టూ పదే పదే తిరగకుండా ప్రత్యేకంగా ఒక పోర్టల్ (చాట్ బాట్, సి ఈ ఐ ఆర్)ను రూపొందించి, రాష్ట్రంలో మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా నిలిచామన్నారు. అనకాపల్లి జిల్లా పోలీసు మొత్తం 8 విడతల్లో 2208 మొబైల్ ఫోన్లను (సుమారు విలువ రూ.2 కోట్ల 80 లక్షల రూపాయలు) ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. రహదారి భద్రత, ఎన్ఫోర్సెంట్ కేసులు రహదారి భద్రతా చర్యల్లో భాగంగా 2024 సంవత్సరంలో 4,332 కేసులు నమోదు చేయడమైనది, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన ఓపెన్ డ్రింకింగ్ వారిపై 2024వ సంవత్సరంలో 12,282 కేసులు నమోదు చేయడమైనది. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై 2024వ సంవత్సరంలో 93,713 ఈ చలానాలు విధించామని, రోడ్డు ప్రమాదాల్లో మృతులు 2024వ సం.లో 696 కేసులు నమోదు కాగా 316 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారు. పటిష్టమైన రోడ్డు భద్రత చర్యలు తీసుకోవడమైనది.



రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా 26 బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ఆయా ప్రదేశాలలో స్టాప్ బోర్డులు, షైన్ బోర్డులు మరియు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేసి, ప్రమాదాలను నివారించుటకు కృషి చేయడమైనది.

పబ్లిక్ గ్రీవెన్స్ పోలీసు ప్రతిస్పందనలు 2024 సంవత్సరంలో 2803 పిజిఆర్ఎస్, 464 సిసిసి పిటిషన్లు నమోదు కాగా వాటిని గడువు సమయంలో పరిష్కరించడం జరిగినది. డయల్ 100, డయల్ 112 వాట్సాప్ పబ్లిక్ కాల్స్ ద్వారా 10,939 ఫిర్యాదులు రాగా వాటిలో 108 ఎఫ్ఐఆర్ లు నమోదు చేయబడ్డాయి. డయల్ 100, 112 కాల్‌లకు సగటు ప్రతిస్పందన సమయం 15 నిమిషాలు. గ్రామ, వార్డు మహిళా సంరక్షణా కార్యదర్శులు, మహిళా పోలీసుల సేవలు పోలీసుశాఖలో మహిళా సంరక్షణా కార్యదర్శుల సేవలను సమర్థవంతంగా వినియోగించుకొంటూ, వారితో ప్రజలకు లోన్ యాప్ లు వలన జరిగే అనర్ధాలు మరియు ఇతర సైబరు నేరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు, బాల్య వివాహాలు అరికట్టడం పట్ల అవగాహన కల్పి%శీ%చడం జరిగింది. అంతేకాకుండా గ్రామ స్థాయిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై ముందస్తు సమాచార సేకరణ, అసాంఘిక కార్యకలాపాలపై సమాచార సేకరణకు వారి సేవలను వినియోగిస్తున్నాము.

నేరముల వివరములు 12,623 యుఐ కేసుల్లో 5,052 అండర్ ఇన్వెస్టిగేషన్ ఓల్డ్ మరియు ఈ సంవత్సరంలో 7,571 కేసులు నమోదు, 7,071 కేసులు దర్యాప్తు చేసి పరిష్కరించడం జరిగింది. గంజాయి స్వాధీనం మరియు అక్రమ రవాణాపై జిల్లా పోలీసులు 161 కేసులు నమోదు చేసి మొత్తం 7326.43 కిలోల గంజాయి మరియు హాషీష్ ఆయిల్ 04 లీటర్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో ప్రమేయం ఉన్న 420 మందిని మరియు పరారీ లో ఉన్న 126 మంది ముద్దాయిలను అరెస్టు చేశామని, గంజాయి రవాణాలో వినియోగిస్తున్న 113 వాహనాలను సీజ్ చేయడమైనది.

అనకాపల్లి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా చేసే విధంగా గంజాయి అక్రమ రవాణా మార్గాలను అరికట్టేందుకు 5 శాశ్వత చెక్ పోస్ట్ లను, 11 డైనమిక్ (సంచార తనికీ) చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి వాహన తనిఖీ పోలీసు జాగిలాలు మరియు డ్రోన్ల సహాయంతో నిర్వహి%శీ%చటం, వాటిని సీసీటీవీ కెమెరాల ద్వారా జిల్లా కేంద్రంలోని పోలీస్ కంట్రోల్ రూమ్ తో అనుసంధానం చేస్తూ నిరంతరం నిఘా కొనసాగించడం జరుగుతుంది. అంతే కాకుండా జిల్లాలో ఈ నేరాలకు పాల్పడుతున్న నేరస్తులు ఎక్కువగా ఉన్న 16 మండలాలలోని 63 గ్రామాలను గుర్తించి మండల, గ్రామ స్థాయి యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. అంతే కాకుండా జిల్లాలో 475 మందిపై హిస్టరీ షీట్ లను తెరచి వారిపై నిఘా ఉంచడమైనది. రోలుగుంట పోలీసు స్టేషన్ పరిధిలో గల రత్నంపేట వాస్తవ్యుడు అయిన పడాల నాగేశ్వరరావు గంజాయి క్రయ విక్రయాలు మరియు అక్రమ రవాణా చేసి వచ్చిన లాభంతో కనుగోలు చేసిన సుమారు 2 కోట్లు విలువ గల 15.36 ఎకరాల వ్యవసాయ భూమిని ఎన్డిపిఎస్ చట్టంలోని నిబంధనలు ప్రకారంగా స్వాధీనం చేయడమైనది. గంజాయిపై నిరంతరం పటిష్టమైన నిఘా కొనసాగించడంతో పాటు ప్రజలలో మరియు విద్యార్థులలో అవగాహన కల్పించుట కొరకు ప్రభుత్వం రూపొందించిన సంకల్పం కార్యక్రమం ద్వారా 156 కాలేజీలు మరియు 306 స్కూల్స్ వద్ద మొత్తంగా సుమారు 72 వేల మంది విధ్యార్థులు అవగాహన కల్పించడమైనది. గంజాయి వలన కలిగే నష్టాలు వివరిస్తూ కరపత్రాలను %=ుజ% బస్సులు, బస్ స్టాండ్ లలో, ప్రధాన రహదారి కూడలిలో పంపిణీ చేయడం జరిగింది. గంజాయి అక్రమ రవాణా కట్టడికి వివిధ శాఖల సమన్వయంతో ప్రతి నెల జిల్లా కలెక్టర్ గారి ఆద్వర్యంలో నార్కోడ్ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్) సమావేశాలను ఏర్పాటు చేసి గంజాయిపై ఉక్కుపాదం మోపడం జరుగుతున్నది. మాదకద్రవ్యాలకు బానిసలైన వారికి చికిత్స చేసేందుకు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి లో 15 బెడ్లను ఏర్పాటు చేయడం జరిగింది.

నాటు సారా నిర్మూలనలో భాగంగా ఈ సంవత్సరం జిల్లా పోలీసులు 277 కేసులు నమోదు చేసి 4,287 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడంతో పాటు 2,09,100 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసి 307 మంది నేరస్తులను అరెస్టు చెయ్యడం జరిగింది. బెల్ట్ షాపుల నుండి 12,445 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని 2461 కేసులు నమోదు చేసి 2054 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. అందులో భాగంగా 38 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. పేకాట శిబిరాలపై దాడులు చేసి 664 కేసులు నమోదు చేసి 2610 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 48,04,085/- స్వాధీనపరుచుకోవడమైనది.

ఆస్తికి సంబంధించిన నేరాలు 2024వ సం.లో 127 ఆస్తి సంబంధిత నేరాలు చేధించడం జరిగినది. సంబంధిత నేరాల్లో రూ. 1,96,83,090/- విలువైన ఆస్తులను నేరస్తుల నుండి స్వాధీనం చేయడమైనది. హత్యలు, లాభాపేక్ష హత్యలు, హత్యాయత్నాలు, తీవ్రమైన గాయాలు, సాధారణ గాయాలు, 2024వ సంవత్సరంలో 23 హత్య కేసుల నమోదు అయినవి. వీటిలో ఎక్కువగా కుటుంబ కలహాల కారణంగానే జరిగినవి.

లాభాపేక్ష హత్యలు 2024 సంవత్సరంలో 02 నమోదు అయినవి.

హత్య ప్రయత్నాలు 2024 సంవత్సరంలో 38 నమోదు అయినవి. తీవ్రమైన గాయాలు 2024వ సంవత్సరంలో 34 కేసులు నమోదైనవి. సాధారణ గాయాలు 2024వ సంవత్సరంలో 482 నమోదు అయినవి. మొత్తం మీద శారీరక నేరములు 4% తగ్గినవి. డ్రంకెన్ డ్రైవ్ %డ% ఇతర పెట్టీ కేసులు 2024వ సం.లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై 4332 కేసులు నమోదు చేయగా, వారికి రూ. 44,03,190/- జరిమానా విధించబడింది, వారిలో 04 కి సాధారణ జైలు శిక్ష విధించడమైంది. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 12,282 మందిపై కేసులు నమోదు చేసి, వారికి రూ. 23.08 లక్షలు జరిమానాగా సంబంధిత కోర్టుల ద్వారా విధించబడింది. 2024వ సం.లో 664 కేసుల్లో 2610 మంది జూదగాళ్లను అరెస్టు చేసి రూ. 48.04 లక్షలను స్వాధీనం చేసుకొని సంబంధిత కోర్టులలో హాజరుపరచి శిక్ష విధింపచేయడం జరిగింది.

నేరస్తులకు శిక్ష 2024లో డిస్పోజ్ అయిన కేసుల్లో 51 శాతం కేసుల్లో నిందితులకు శిక్ష ఖరారు అయ్యింది. 2024 లో 4,618 కేసులు డిస్పోజ్ కాగా, వాటిలో 2,367 కేసుల్లో నిందితులు శిక్షింపబడ్డారు. జాతీయ లోక్ అదాలత్ పోలీసుశాఖకు అత్యంత ప్రాధాన్యత కల్పించడం వలన 2,734 ఎఫ్.ఐ.ఆర్. కేసులు, 5,315 పెట్టీ కేసులు అనగా మొత్తం 8,049 కేసులు డిస్పోజ్ అయ్యాయి. సైబర్ నేరాలు 2024లో సైబరు నేరాలు 103 కేసులు నమోదయ్యాయి. సైబరు నేరాల నియంత్రణకు మహిళా పోలీసులతో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి, డోర్ టూ డోర్ వెళ్ళి, సైబరు మోసాలు జరిగే తీరు, లోన్ యాప్ ల వలన కలిగే అనర్థాలను వివరించడమైనది, నేరం జరిగిన తరువాత ఫిర్యాదు చేయడం పట్ల అవగాహన కల్పించడం వలన కేసులు నమోదు సంఖ్య గత ఏడాది కంటే పెరిగాయి. అంతేకాక సదరు కేసులలో సైబర్ మోసగాళ్ళకు సంబంధించిన బ్యాంకు ఖాతాల నందు రూ. 2,41,53,923/- లను ఫ్రీజ్ చేయడమైనది. అంతేకాక పై కేసులలో రూ. 16,97,759/- లను బాధితులకు తిరిగి అందజేయడమైనది.

లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారంలి: 2024 సంవత్సరంలో 4 విడతలలో జరిగిన లోక్ అదాలత్ లో 8049 కేసులు (క్రిమినల్ %డ% ఇతర కేసులు) పరిష్కరించబడ్డాయి. నేరాల నివారణకు లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం జిల్లా వ్యాప్తంగా దొంగతనాలను నివారించడానికి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎల్ హెచ్ ఎం ఎస్ ఉపయోగపడుతుంది. ప్రజలు బయట ఊర్లకు వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారు తమ విలువైన వస్తువులను కాపాడుకొనుటకు, ఇంటిలో దొంగతనము జరగకుండా నివారించేందుకు లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం ను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఎల్ హెచ్ ఎం ఎస్ సదుపాయం కావలసిన వారు ఫోన్ చేసి తెలియజేసిన యెడల వెంటనే వినియోగదారుల ఇంటికి పోలీసువారు కెమేరా అమర్చబడును. కెమెరాను పోలీస్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానిస్తారు, అప్పటి నుండి మీ ఇల్లు పోలీసు నిఘాలో ఉంచబడుతుంది. అట్టి ఇంటిలో ఎవరైనా దొంగలు ప్రవేశిస్తే కెమెరా పనిచేయడం ప్రారంభించి ఫొటోలు, లైవ్ విడియోను పోలీసు కంట్రోల్ రూముకి పంపుతుంది మరియు కంట్రోల్ రూము లో ఒక అలారం కూడా మ్రోగుతుంది. కంట్రోల్ రూమ్ లో వారు అట్టి విషయాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ పెట్రోలింగ్ సిబ్బందికి తెలియజేయగా నిమిషాల వ్యవధిలో వారు ఆ ఇంటికి వెళ్లి అట్టి దొంగతనాన్ని నివారించడంతో పాటు దొంగలను పట్టుకోవడం కూడా జరుగుతుంది.

### కోర్టు వివిధ కేసుల్లో విధించిన శిక్షలు, పొక్సో కేసులు

చీడికాడ, నాతవరం, మునగపాక, రోలుగుంట, సబ్బవరం పోలీస్ స్టేషన్లో పలు నేరాలకు కఠిన కారాగార శిక్ష మరియు జరిమానాను విధిస్తూ గౌరవనీయమైన ప్రత్యేక న్యాయమూర్తిలు తీర్పు వెలువరించారని తెలిపారు. హత్య నేరాల్లో కూడా పలువురుకు శిక్ష పడిందని, 15 గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న ముద్దయిలకు శిక్షలు మరియు జరిమానాను విధిస్తూ గౌరవనీయమైన న్యాయమూర్తి తీర్పు వెలువరించారని తెలిపారు. 2024 సం. లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు మరియు గొడవలు జరగకుండా ఎన్నికలను ప్రసాంతంగా నిర్వహింహడం జరిగినది. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం తీసుకున్న చర్యలులి: పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ మరణించిన సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులకు, వారి పిల్లలకు ప్రభుత్వం తరపున రావాల్సిన ప్రయోజనాల విషయంలో ముందుండి స్పందించి, వారికున్న సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండదండగా మేమున్నామని భరోసా కల్పించడం జరుగుతుంది. పోలీస్ సిబ్బంది సంక్షేమం కొరకు ప్రతి నెల మూడవ శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించడం, హెూంగార్డుల సమస్యలను పరిష్కరించుట కొరకు దర్బార్ ఏర్పాటు చేయటం, పోలీస్ వెల్ఫేర్ కమిటీ మీటింగ్, ఉచిత మెడికల్ క్యాంపులు ఇలా అనేక కార్యక్రమాల ద్వారా పోలీసు సిబ్బంది యొక్క సంక్షేమంకు కృషి చేయడం జరిగింది. పని ఒత్తిడితో సతమతమయ్యే పోలీసులకు విశ్రాంతి తీసుకునేందుకు మరియు వ్యక్తిగత పనులు చేసుకునేందుకు కానిస్టేబుల్ నుండి ఇన్స్పెక్టర్ స్థాయి వరకు వీక్లీ ఆఫ్ ఇవ్వడం జరుగుతుంది.

## పంట ఇన్సూరెన్స్ కు మీసేవ కేంద్రాల్లో అదనపు చార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవు

మండల వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 31:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో పంట బీమా నమోదు కొరకు మీసేవ కేంద్రాలలో అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని పలు పత్రికల్లో వచ్చిన వార్తలకు మండల వ్యవసాయ శాఖ అధికారులు స్పందించారు. గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు మీసేవ కేంద్రాలను సందర్శించారు. పంట బీమా నమోదు కొరకు రైతుల నుండి అదనపు చార్జీలు వసూలు చేయకూడదు అని మీసేవ కేంద్రాల నిర్వహకులకు సూచించారు.పంట బీమా చేయించుకుంటున్న రైతులతో మాట్లాడారు.అదనపు చార్జీలు వసూలు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న..

- కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జెఆర్.నటరాజ్ దంపతులు






**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 31 :** శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం సింహాచలం, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జెఆర్.నటరాజ్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభము ఆలింగనము, తదుపరి దర్శనము, అనంతరము వేద పండితుల వేద ఆశీర్వచనమిచ్చి స్వామివారి శేష వస్త్రముతో సత్కరించి, ప్రసాదాలు, చిత్రపటాన్ని బహుకరించారు.

## ధనుర్మాసం సందర్భంగా..


శ్రీ స్వామివారి సన్నిధిలో అమ్మవారి తిరువీధి మహెూత్సవం





**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 31 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం సింహాచలంలో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున శ్రీ స్వామివారి సన్నిధిలో అమ్మవారి తిరువీధి మహెూత్సవం ఆలయ స్థానాచార్యులు టి పి రాజగోపాల్ వారి ఆధ్వర్యంలో అర్చక స్వాములు వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో బెడ మండపము లో అమ్మవారి పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు.

## సంక్రాంతి పండుగ సందర్బంగా గోపాలపట్నం క్రైమ్ పోలీస్ వారి విజ్ఞప్తి



**గోపాలపట్నం, పెన్ పవర్, డిసెంబర్ 31 :** సంక్రాంతి సెలవులు ఉన్నదున ప్రజలు వారి సొంత ఊర్లకు, బందువుల ఇండ్లకు వెళ్ళే అవకాసం ఉన్నందున మీరు దగ్గరలో వున్న పోలీస్ వారికి తెలియపరచాలని, గోపాలపట్నం పోలీస్ స్టేషన్ క్రైమ్ ఎస్ఐ జి తేజేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా క్రైమ్ ఎస్సై మాట్లాడుతూ మీరు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్ళినప్పుడు, మీ ఇంటిని చూసుకోమని ఇరుగు పొరుగు వారికి చెప్పాలని, అలాగే కాలనీవాసుల ఇంటి వద్ద పాయింట్ బుక్స్ ను ఉంచి, తగిన భద్రతను పోలీసు వారు కల్పిస్తారని తెలిపారు.

రాత్రిపూట మరియు పగటిపూట ఇంటి దొంగతనాలు జరుగుతున్నాయి. కావున మీ విలువైన వస్తువులు ఇంటిలో ఉంచకుండా బ్యాంకు లాఖరులో భద్రపరచుకోవలెను. నేరాల గురించి సమాచారము పోలీసులకు అందించి, పోలీసు వారి సహాయాన్ని తక్షణమే ఉచితంగా పొందగలరు. మహిళలు ఒంటరిగా రోడ్డుమీద వెళ్తున్నప్పుడు ముందు వెనుక గమనించగలరు. కాలనీ యువకులు వారి ఏరియాలో రాత్రి గస్తీ మరియు పగటిగస్తీ తిరుగు పోలీసువారికి తగిన సహకారం నేర సమాచారం తెలియపరచవలెనని విజ్ఞప్తి చేశారు.

## రెండవ రోజు కొనసాగిన..





### కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుధ్య పరీక్షలు

**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 31 :** రెండవ రోజు కొనసాగిన కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుధ్య పరీక్షలు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్ ఆధ్వర్యంలో కొనసాగాయి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి విశాఖపట్నం(అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు) జిల్లాకు సంబంధించి పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు విశాఖపట్నంలో కైలాసగిరి వద్ద గల అనకాపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానం నందు జరుగుతున్నాయి. డిసెంబర్ 31న 2 వ రోజు 600 మంది అభ్యర్దులు పురుష అభ్యర్దులు దేహ దారుడ్య పరీక్షలలో పాల్గొంటారని, పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు ఆదేశాలు జారీ చేశారు. ఈ రోజు 221మంది అభ్యర్దులు బయోమెట్రిక్ కు హజరయ్యారు. అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలించారు. ఆతర్వాత బయోమెట్రిక్ తీసుకున్నారు.

తదనంతరం ఎత్తు, చాతీ వంటి ఫిజికల్ మెజర్ మెంట్స్ నిర్వహించారు. పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ స్వీయ పర్యవేక్షణలో పారదర్శకంగా పిఎంటి, పి ఈ టి పరీక్షలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్.మోహన్ రావు, ఎస్బీ డిఎస్పీ బి.అప్పా రావు, అనకాపల్లి సబ్ డివిజనల్ డిఎస్పి ఎం.శ్రావణి, ఎఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, ఎస్బీ ఇన్స్పెక్టర్ బాలసూర్యరావు, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ టి.కళ్యాణి, ఆర్ఐలు ఎల్.మన్మథరావు, బి.రామకృష్ణారావు, ఐటి కోర్ ఎస్సై బి.సురేష్ బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





## ఎడిటర్ వ్యూ

# పోరుబాట సూపర్ సక్సెస్

ఎన్నికలలో అనితరసాధ్యం విజయం సాధించిన కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలకు ఎన్నో ఆశలు ఉన్నాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలో ప్రజలు ఆశించిన స్థాయిలో పని చెయ్యడం లేదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. ఉదాహరణకు ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపిన రూ.15,485 కోట్లు విద్యుత్ ఛార్జీల మోతకు వ్యతిరేకంగా రాష్ట్రంలో విపక్షాళ్ళు, ముఖ్యంగా వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఆందోళనలు విజయవంతం అయ్యాయన్న మీడియా వార్తలు కూటమి నేతలలో గుబులు పుట్టిస్తోంది.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే భారీగా పెంచిన విద్యుత్ ఛార్జీలపై ప్రజల్లో పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తమైందని వై ఎస్ ఆర్ సి పి నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు వైయస్ఆర్‌సీపీ పోరుబాటలో స్వచ్ఛందంగా పాల్గొని, ప్రభుత్వ నిర్ణయంపై తమ అసంతృప్తి బహిర్గతం చేశారని వారు చెబుతున్నారు. మీడియా వార్తలను పక్కన పెడితే ఈ పోరుబాటలో ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొనడం చూస్తుంటే కూటమి ప్రభుత్వం నిర్ణయం ప్రజలలో ఎంతటి అసంతృప్తికి కారణమవుతోందో ఇట్టే అర్థం అవుతోంది.

కూటమి ప్రభుత్వం పెంచిన కరెంటు ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో కూడా నిరసనలకు వైయస్సార్‌సీపీ పిలుపునిచ్చింది. కూతమి ప్రభుత్వం అదనపు విద్యుత్ ఛార్జీల రూపేణా ఇచ్చిన షాక్‌తో బెంబేలెత్తి పోతున్న ప్రజలంతా స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ నిరసనల కార్యక్రమంలో పాల్గొన్నారన్న సంగతి ఈ సభలు విజయవంతం అయిన తీరును బలపరుస్తోంది. రాష్ట్రంలోని మొత్తం 175 నియోజకవర్గాల్లో కూడా ఈ కార్యక్రమం విజయవంతం అయ్యింది. ఎన్నికలు జరిగి, కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడు నెలల్లోనే కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాల పట్ల రాష్ట్రంలో ఎలాంటి అభిప్రాయం ఉందో ఈ కార్యక్రమం ద్వారా వెల్లడి అయ్యింది అని విపక్ష వై ఎస్ ఆర్ సి పి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలల్లోనే విద్యుత్ ఛార్జీల రూపంలో వేల కోట్ల భారం మోపడాన్ని పెద్ద ఎత్తున నియోజకవర్గాల స్థాయిలో వ్యతిరేకించాం మరియు . తక్షణం ఛార్జీలు ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తున్నాం. ఈ దెబ్బతీ ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గిస్తుందన్న నమ్మకం మ్మాకు బాగా వుంది. ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి రాగానే విద్యుత్ చార్జీలను తగ్గిస్తాను అని కుతమి నేతలు భరోసా ఇచ్చారు. అయితే అధికారంలోకి రాగానే ప్లేట్ ఫిరాయించి సూపర్‌సిక్స్‌తో సహా, ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిన కూటమి, విద్యుత్ ఛార్జీలపై ఇచ్చిన మాట కూడా మర్చి, ఆరు నెలల్లోనే రూ.15,485.36 కోట్ల బాదుడుకు తెర తీశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ ప్రజావ్యతిరేక నిర్ణయం ఉపసంహరించుకునేంత వరకు మేము విశ్రమించం అని వై ఎస్ ఆర్ సి పి నేతలు ప్రకటించారు.

మొన్న ధాన్యానికి మద్దతు ధర విషయంలోనూ, రైతు భరోసా అమలు చేసే విషయంలోనూ, ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సహాయం కింద అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ.. వైయస్ఆర్‌సీపీ జిల్లా కేంద్రాల్లో చేసిన ర్యాలీల కార్యక్రమం విజయం సాధిస్తే, ఇవాళ కరెంటు ఛార్జీల విషయంలో వైయస్సార్‌సీపీ పిలుపునకు పెద్ద ఎత్తున ప్రజలు స్పందించడంతో అవి కూడా విజయవంతం అయ్యాయని వై ఎస్ ఆర్ సిపి నేతలు ప్రకటిస్తున్నారు.

ఇచ్చిన హామీలను పక్కన పెట్టి, వాగ్దానాలను పక్కనపెట్టి కేవలం కక్ష సాధింపు ధోరణితో ఈ ఆరునెలలుగా పరిపాలన చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఇది పెద్ద దెబ్బ అని విపక్ష నేతలు ప్రకటిస్తున్నారు. ఆనాడు స్వర్గీయ వైయస్ఆర్ పేద విద్యార్థుల కోసం ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఈరోజు వరకు చెల్లింపులు జరగలేదు. దానితో వేలాది విద్యార్థుల భవిషత్తు అగమ్యగోచరంగా మారింది. కొన్ని కాలేజీలు ఫీజు రీఇంబర్స్మెంట్ చెల్లించకపోతే విద్యార్థులే ఆ ఫీలునౌ తక్షణం చెల్లించాలని, లేదంటే వారిని సెమిస్టర్ పరీక్షలకు కూర్చోనివమ్మని ఇప్పటికే నోటీసులు అందించాయి. దీనిపైన కూడా జనవరి 3వ తేదీన వైయస్ఆర్‌సీపీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపట్టబోతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కుతమి వ్యతిరేక పార్టీలన్నీ కలిసి రావాలని వై ఎస్ ఆర్ సి పి పిలుపునిచ్చింది. ఈ నిరసన కార్యక్రమాలతో కూతమి ప్రభుత్వానికి చెమటలు పట్టడం ఖాయం అని వై ఎస్ ఆర్ నేతలు ధీమా వ్యక్తం చెస్తున్నారు.

(ప్రతాప్)

# రెండు ఎకరాల చంద్రబాబు వెయ్యి కోట్లు ఎలా సంపాదించారు?

- 2 పేజి తరువాయి
ప్రయాణం ఎప్పటి నుంచి అమలు చేస్తారని అడిగారు. కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇస్తామని చెప్పామని... ఇప్పటి నుంచి ప్రభుత్వంపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని తెలిపారు. తమ అధినేత జగన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ మోసాలను ఎండగడతా మని అన్నారు. వైసీపీ, కూటమి ప్రభుత్వాల మధ్య ఉన్న తేడా ఏమిటనే విషయాన్ని ఈ ఆరు నెలల్లోనే ప్రజలు గుర్తించారని అమర్ నాథ్ చెప్పారు. ఇచ్చిన మాటను తమ ప్రభుత్వం నిలబెట్టుకుందని... కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు.

తన పాలనలో జగన్ అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అమర్ నాథ్ కొనియాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారని చెప్పారు. వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని కితాబిచ్చారు. ఐదేళ్లలో ప్రజల ఖాతాల్లో రూ. 2.75 లక్షల కోట్లు వేశారని చెప్పారు. త్వరలోనే జగన్ జిల్లాల పర్యటనను చేపడతారని తెలిపారు. తాము చేపడుతున్న ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని చెప్పారు.

దేశంలోనే ధనిక సీఎంగా చంద్రబాబు పేరు సంపాదించారని అమర్ నాథ్ అన్నారు. రెండు ఎకరాల ఆసామి చంద్రబాబు వెయ్యి కోట్లు ఎలా సంపాదించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉంగరం, వాచ్ పెట్టుకోనంత మాత్రాన చంద్రబాబుకు ఆస్తులు లేవంటే ఎవరూ నమ్మరని అన్నారు. ప్రధాని మోదీ ఏపీ పర్యటనకు ముందే స్టీల్ ప్లాంట్ పై తమ వైఖరి ఏమిటో కూటమి ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పిన మణిపూర్ ముఖ్యమంత్రి

- 2 పేజి తరువాయి
బీరేన్ సింగ్ క్షమాపణలు చెప్పారు. ఈ ఏడాది ఎంతో కష్టంగా గడిచిపోయిందని... ఎంతో మంది తమ కుటుంబాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

దాదాపు 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని బీరేన్ సింగ్ చెప్పారు. చాలా మంది ఇళ్లను వదిలిపెట్టి పోయారని తెలిపారు. రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలకు క్షమాపణలు చెపుతున్నానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేలకు పైగా కేసులు నమోదయ్యాయని... 625 మంది నిందితులు అరెస్టయ్యారని చెప్పారు. 5,600 ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని చెప్పారు.

నాలుగు నెలలుగా రాష్ట్రంలో శాంతి నెలకొందని బీరేన్ సింగ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తగినంత భద్రతా సిబ్బందిని పంపిందని చెప్పారు. కొత్త సంవత్సరంలో పూర్తి స్థాయిలో శాంతి స్థాపన జరుగుతుందని ఆశిస్తున్నానని తెలిపారు.

ఇప్పటి వరకు

రాష్ట్రంలో జరిగిన తప్పిదాలను క్షమించివేద్దామని, చేదు జ్ఞాపకాలను మర్చిపోదామని చెప్పారు. అన్ని జాతుల ప్రజలు కలసికట్టుగా జీవించాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కొత్త సంవత్సరంలో కొత్త జీవితాలను ప్రారంభిద్దామని పిలుపునిచ్చారు.

# కోటప్పకొండను సందర్శించిన సీఎం చంద్రబాబు

- 2 పేజి తరువాయి
వెంట ఐఏఎస్ అధికారిణి, ఏపీ టూరిజం అభివృద్ధి శాఖ వైస్ చైర్మన్-ఎండీ ఆమ్రపాలి కూడా ఉన్నారు.

చంద్రబాబుతో పాటు కోటప్పకొండ ఆలయానికి వచ్చినవారిలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, టీడీపీ మ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్, అరవిందబాబు తదితరులు ఉన్నారు.

# ఏపీలో సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రమోషన్లు

- 2 పేజి తరువాయి
కార్యదర్శి హోదా కల్పించారు. ఇకపై సురేశ్ కుమార్ పెట్టుబడులు, మౌలిక సదుపాయల కల్పన శాఖ ముఖ్య కార్యదర్శిగా వ్యవహరించనున్నారు. డిప్యుటేషన్ పై కేంద్రం ప్రభుత్వంలో పనిచేస్తున్న సాల్మన్ ఆరోక్యరాజ్ కూడా పదోన్నతి అనంతరం ముఖ్య కార్యదర్శి హోదా పొందుతారు. వీరిద్దరూ 2000 సంవత్సరం బ్యాచ్ కి చెందిన అధికారులు. ఇక, వీరపాండ్యన్, సీహెచ్ శ్రీధర్, కార్తికేయ మిశ్రాలకు కార్యదర్శి హోదా కల్పించారు. కార్తికేయ మిశ్రా ప్రస్తుతం ఏపీ ముఖ్యమంత్రి కార్యాలయంలో సహాయ కార్యదర్శిగా ఉన్నారు. ఇకపై ఆయన సీఎంవోలోనే కార్యదర్శిగా కొనసాగుతారు. కడప జిల్లా కలెక్టర్ గా ఉన్న శ్రీధర్ అదే పదవిలో కొనసాగనుండగా... గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవోగా ఉన్న వీరపాండ్యన్ కూడా అదే పదవిలో కొనసాగనున్నారు. అటు, ఐపీఎస్ అధికారులు సిద్ధార్థ్ కౌశల్, విక్రాంత్ పాటిల్ కూడా ప్రమోషన్లు అందుకున్నారు. అయితే వీరిద్దరి పదవులపై స్పష్టత రావాల్సి ఉంది. విక్రాంత్ పాటిల్ ప్రస్తుతం కాకినాడ జిల్లా ఎస్పీగా వ్యవహరిస్తుండగా... సిద్ధార్థ్ కౌశల్ లా అండ్ ఆర్డర్ ఐజీగా కొనసాగుతున్నారు.

# టీటీడీలో జరిగిన అక్రమాలను సీఎం దృష్టికి తీసుకెళతాం

- 2 పేజి తరువాయి
తప్పించే ప్రయత్నాలు చేశారని, అక్రమార్కులతో రాజీ చేసుకుని కేసులు పెట్టకుండా వదిలేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో టీటీడీలో భారీ ఎత్తున దోపిడీ జరిగిందని, భక్తులు సమర్పించిన విరాళాలను దుర్వినియోగం చేశారని భానుప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. "టీటీడీలో విజిలెన్స్ అధికారిగా పనిచేసిన శివశంకర్ అక్రమాలు చేశారు. అక్రమాలకు పాల్పడిన శివకుమార్ పై చర్యలు తీసుకోలేదు... శివశంకర్ పై ఎలాంటి కేసు పెట్టలేదు. శివశంకర్ డిప్యుటేషన్ రద్దు చేసి సొంత శాఖకు పంపించారు. పరకామణి చోరీ కేసు నిందితుడు రవికుమార్ ను తప్పించారు. రవికుమార్ ను తప్పించడంలో శివశంకర్ కీలకంగా వ్యవహరించారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీలో జరిగిన అక్రమాలను ముఖ్యమంత్రికి వివరిస్తాం" అని భానుప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.

# 2025కి ఘనంగా స్వాగతం పలికిన న్యూజిలాండ్, ఆస్ట్రేలియా

- 2 పేజి తరువాయి
ఐదున్నర గంటల ముందు కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. మన పొరుగు దేశాలు భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు నూతన సంవత్సరంలోకి అడుగుపెడతాయి.

ఉదయం మనకు 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతుంది. రష్యాలో కొత్త సంవత్సర వేడుకలను రెండు సార్లు జరుపుకుంటారు. గ్రెగెరియన్ క్యాలెండర్ ప్రకారం జనవరి 1న.... పాత జూలియన్ క్యాలెండర్ ప్రకారం జనవరి 14న న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్ జరుపుకుంటారు. సౌదీ అరేబియా, చైనా, ఇజ్రాయెల్, వియత్నాం దేశాలు జనవరి 1న కొత్త సంవత్సరాన్ని జరుపుకోవు. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం కొత్త సంవత్సర వేడుకలు జరుపుకుంటారు.

**వెల్కమ్ 2025.... కళ్లు మిరుమిట్లు**

**గొలిపేలా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన ఆస్ట్రేలియా**

పాతకు వీడ్కోలు పలుకుతూ, కొత్తకు స్వాగతం చెబుతూ... ప్రపంచవ్యాప్తంగా 2025 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతున్నారు. మొదటగా పసిఫిక్ ద్వీపదేశాలు నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాయి. తాజాగా, ఆస్ట్రేలియా తూర్పు తీరంలోని సిడ్నీ నగరం కూడా 2025 సంవత్సరానికి వెల్కమ్ చెప్పింది.

కళ్లు మిరుమిట్లు గొలిపేలా బాణసంచా విన్యాసాలు, ఆకట్టుకునే లేజర్ లైటింగ్ తో ప్రఖ్యాత సిడ్నీ హార్బర్, ఓపెరా హౌస్ జిగేల్మన్నాయి. వేలాది మంది ప్రజలు సిడ్నీ హార్బర్ వద్దకు చేరుకుని నూతన సంవత్సర ఘడియలను ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. తోటివారికి హ్యాపీ న్యూయర్ చెబుతూ 2025లోకి ప్రవేశించారు.

సిడ్నీ హార్బర్ వద్ద న్యూ ఇయర్ సంబరాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి.

# పేర్ని నానికి ఏపీ హైకోర్టులో ఊరట

- 2 పేజి తరువాయి
ఏ6గా పోలీసులు పేర్కొన్నారు. తనపై కేసు నమోదైన కాసేపటికే పేర్ని నాని ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. పోలీసులు అరెస్ట్ చేయకుండా తనకు రక్షణ కల్పించాలని కోరుతూ హైకోర్టులో ఆయన లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను హైకోర్టు విచారించింది. పేర్ని నాని పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అప్పటి వరకు పేర్ని నానిపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. దీంతో, పేర్ని నానికి స్వల్ప ఊరట లభించినట్టయింది.

## పింఛను లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి కాఫీ తయారు చేసిన చంద్రబాబు..

**పెన్ పవర్ డెస్క్:** ఒకటో తేదీకి ఒకరోజు ముందుగానే ఏపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్లను అందిస్తోంది. ఈ ఉదయం నుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోంది. 63,77,943 మంది లబ్ధిదారులకు పింఛన్ల కోసం రూ. 2,717 కోట్లను విడుదల చేసింది. ఈ ఉదయం నుంచి ఇప్పటి వరకు 90 శాతం మందికి పింఛన్లను పంపిణీ చేశారు. పల్నాడు జిల్లా యలమందలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. శారమ్మ అనే వితంతువు ఇంటికి వెళ్లి పింఛన్ నగదును అందించారు. కరోనా సెకండ్ వేవ్ సమయంలో ఆమె భర్త చనిపోయాడు. వారి కుటుంబ పరిస్థితి గురించి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ చదువుతున్న శారమ్మ కూతురుకి నీట్ కోచింగ్ ఇప్పించాలని అధికారులకు సూచించారు. సెల్ ఫోన్ షాపు పెట్టుకుంటానన్న ఆమె కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ. లక్ష రుణం, మరో రూ. 2 లక్షలు సబ్సిడీగా ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. మరో లబ్ధిదారుడు ఏడుకొండలు ఇంటికి వెళ్లిన చంద్రబాబు... వారి ఇంట్లో స్వయంగా కాఫీ తయారు చేశారు. ఏడుకొండలు కుటుంబ సభ్యులకు కాఫీ అందించారు. ఆ తర్వాత పెన్షన్ అందించారు.

## కొత్త ఆశలతో స్వాగతం పలకండి...

క్యాలెండర్ మారిపోయింది... కొత్త క్యాలెండర్ వచ్చేసింది.. కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టేశాం,,,. 2024కి వీడ్కోలు పలికి.. సరికొత్త ఆశలతో 2025ను ఆహ్వానించాము..గడిచిన క్షణాల నుంచి మంచిని తీసుకొని రాబోయే కాలం లో విజయాల వైపు నడిచేందుకు న్యూ ఇయర్ తీర్మానాల్లో భాగంగా వారి డైరీలో ప్రణాళికలు రాసుకుంటున్నారు.ఇప్పటి వరకు చేయాలనుకున్నవి చేయలేకపోవడానికి కారణాలను పరిశీలించుకొని ఇకపై వచ్చే రోజుల్లో అన్ని సక్రమంగా చేసుకునేలా తమ కు తాము సూచనలు చేసుకుంటున్నారు. కొందరు రోజూ ఉదయం వాకింగ్ చేయడం, ఇంకొందరు జిమ్‌కు వెళ్లడం, మరికొందరు పుస్తకాలు చదవడం, కొత్త భాషలు నేర్చుకోవడం, ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వడం తదితర లక్ష్యాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కొత్త ఏడాది.. కొత్తగా స్టార్ట్ చేయాలి. అలవాట్లు, అభిరుచుల విషయంలోనూ కొన్ని రిజల్యూషన్స్ తీసుకోవాలి. అప్పుడే మన జీవితం కూడా కొత్తగా ఉంటుంది. వ్యక్తిగతంగానూ కొన్ని విషయాల్లో నియమాలు పెట్టుకోవాలి. లేదంటే కొత్త అనుకుంటూనే పాత రోతలోనే మిగిలిపోతాం. అందుకే మీలోని చెడును వదిలిపెట్టేయాలనే నియమం పెట్టుకోండి. రాబోయే ఏడాది దాన్ని సాధించడం కోసం కష్టపడాలి. వాటిని ఏదో రెండు మూడు రోజులు కాకుండా.. మీ మాటే శాసనంగా నిరంతరం ఫాలో అయితే మీకు మంచిది. మీ న్యూ ఇయర్ రిజల్యూషన్స్ మీ వ్యక్తిగత వృద్ధి కోసమే కాకుండా సమాజానికి కూడా ఉపయోగపడేలా చూసుకోండి.మీ ప్రియమైనవారితో మీ సంబంధాలను పెంచుకోండి. వారికి ప్రాధాన్యం ఇవ్వండి. మీకు విలువ ఇస్తున్నారు కదా అని వారిని లైట్ తీసుకోకండి. మీ కుటుంబం, స్నేహితులు లేదా సహోద్యోగులు కావచ్చు. వారితో మంచి రిలేషన్ ఏర్పరచుకోవడానికి సమయాన్ని, కృషిని పెట్టుబడిగా పెట్టడానికి ప్రయత్నించండి. ఇది మీ బంధాన్ని బలోపేతం చేస్తుంది. మీ మానసిక శ్రేయస్సుకు సానుకూలంగా దోహదం చేస్తుంది.కొత్త విషయాలను అన్వేషించడానికి, ప్రయత్నించడానికి, కొత్త అనుభవాలను పొందడానికి ట్రై చేయండి. ఇది జీవితానికి గొప్ప అనుభవాన్ని అందిస్తుంది. కంఫర్ట్ జోన్‌ను దాటి కొత్తదనం కోసం తలుపులను తెరిచి ఉంచండి. కొత్త అభిరుచిని కనుగొనండి. కొత్త విషయాలు తెలుసుకోండి. దానికోసం రీసెర్చ్ చేయండి. ఇది మీకు సబ్జెక్ట్ పెరిగేలా చేస్తుంది. అప్పుడు మీ మీద మీకు నమ్మకం పెరుగుతుంది.ఈ ఆధునిక జీవితంలో పర్యావరణంపై ఎవరూ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. ప్రయత్నం చిన్నదైనా పర్యావరణంపై శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. అలాగే మీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను మంచి కోసం ఉపయోగించండి. ఆన్‌లైన్‌లో ఉన్నవన్నీ నిజం కాదని గుర్తుంచుకోండి. అందులోని మంచిని మాత్రమే స్వీకరించాలి. మంచి కంటెంట్‌ను మాత్రమే షేర్ చేయండి. వీలైతే సోషల్ మీడియా తక్కువగా వాడండి.జీవితంలో ఎల్లప్పుడూ ఆరోగ్యమే మీ ప్రాధాన్యతగా ఉండాలి. వచ్చే ఏడాది సమతుల్యమైన, మరింత అనుకూలమైన జీవనశైలిని అనుసరించడానికి ప్రయత్నించండి. వ్యాయామం కోసం ఓ అరగంట కేటాయించండి. మీ మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. ఇది మీ శరీరంలో శ్వాస నియంత్రణ, జ్ఞాపకశక్తి మెరుగుపరుస్తుంది. అలాగే ఆర్థికంగా నిలదొక్కుకోవడం తప్పనిసరి. ఇందుకోసం ఖర్చులను తగ్గించుకోండి. కష్టపడి పని చేయాలి, లక్ష్యాల కోసం నిజాయితీగా ప్రయత్నించాలి. వ్యూహాత్మక ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలి. కుటుంబ సభ్యుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా పొదుపు, ఖర్చు గురించి తెలియజేయండి. కొన్ని స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. సంపద పెరుగుతుందనుకునే విషయాల్లో పెట్టుబడులు పెట్టండి.మరో ముఖ్యమైన విషయం కొత్త ఏడాది అంటే పార్టీలు మాత్రమే కాదు. మత్తులో ఊగిపోవడం అంతకన్నా కాదు. రాబోయే ఏడాది జీవితం ఎంత అందంగా ఉండాలని మీరు కోరుకున్నా? మీ చుట్టూ ఉన్న పరిస్థితులు అందుకు దోహదపడాలి. చుట్టూ చీకట్లు అలముకుని ఉంటే మీరొక్కరే వెలుగులో బతకడం అసాధ్యం. కనుక సమాజాన్ని పట్టిపీడుస్తున్న అంధకారాన్ని పారద్రోలడం కూడా మన లక్ష్యాల్లో ఓ భాగంగా ఉండాలి. ఈ ఏడాదిలోనైనా ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేస్తామంటూ.. సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెడుతుండటం విశేషం.

# రాత్రి వేళల్లో దొంగతనాలు చేస్తున్న ముద్దాయిలు ఆరెస్ట్

**విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన**

**పెందుర్తి, పెన్ పవర్, డిసెంబర్ 31 :** రాత్రి వేళల్లో దొంగతనాలు చేస్తున్న ముద్దాయిలను పెందుర్తి క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ

ఫిర్యాది చాగంటి నాగరత్నం ఏపీ హెచ్ బి కాలనీ తేదీ 2024 డిసెంబర్ 7 ఉదయం 5 గంటలకు తన తమ్ముడు హైదరాబాదులో మరణించినందున అక్కడికి వెళ్ళుట కొరకు తన ఇంటికి తలుపు తాళాలు వేసుకుని, తన పాపని తీసుకుని హైదరాబాద్ వెళ్లానని, మరలా తిరిగి డిసెంబర్ 19 ఉదయం తొమ్మిది గంటలకు ఇంటికి వచ్చి తలుపులు తీయటానికి చూడగా తన ఇంటి మెయిన్ డోర్ ముందున్న గ్రిల్ డోర్ కు వేసిన తాళం కప్ప విరగగొట్టబడిన్నదని, మెయిన్ డోర్ గడియకు ఉన్న గొండెం విరగొట్టబడి ఉన్నది. లోపలికి వెళ్లి చూడగా బెడ్ రూమ్ లో ఉన్న బీరువా తలుపులు తెరవబడి ఉండి. అందులో ఉన్న నాలుగు తులాల బంగారం మరియు 10 తులాల వెండి వస్తువులు కనిపించకపోవడంతో పిర్యాదు చేశారని తెలిపారు. పై పిర్యాదును క్రైమ్ నెం.600 /2024 యు/ఎస్ 331 (4), 305 బి.ఎన్.ఎస్ గా నమోదు చేసి దర్యాప్తు చేసామన్నారు. విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ శంకబ్రాత బాగ్చి ఐపీఎస్ ఆదేశాల మేరకు డీసీపీ క్రైమ్ కె.లతా మాధురి, ఏడిసిపి క్రైమ్ మోహన్ రావు, ఏసిపి డి పర్యవేక్షణలో వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్సై సూరిబాబు 7 కేసుల్లో అరెస్ట్ చేసి దొంగ సొత్తు రికవరీ చేసి, ఈ నేరాలకు పాల్పడిన ముద్దాయిలు ఉమ్మిడి సతీష్, ఎరిపల్లి మూర్తి, షేక్ నజీర్ రేమాండ్ కి పంపించారు. ముద్దాయిలు యొక్క ఒప్పుదల మేరకు వారి వద్ద నుండి 7 ఇళ్ళల్లో దొంగలించబడిన బంగారం 118 గ్రాములు, 2 కేజీల వెండి, ఇత్తడి 15 కేజీల వస్తువులను స్వాదీనం చేసుకోవడమైనదన్నారు. ముద్దాయిలు అందరూ జెండా చేటు అల్లిపురం ఏరియాలో ఉంటున్నారు. ముద్దాయిలందరూ విశాఖపట్నం నుంచి పాసింజర్ ఆటో లో రాత్రి సమయములో పెందుర్తి, సుజాతనగర్ ఏరియాలో తిరిగుతూ వారితో పాటుగా తీసుకొని



వచ్చిన చిన్న ఇనుప రాడ్తో తాళాలు వేసిన ఇళ్ళను గమనించి, తాళాలు పగల గొట్టి లోనికి ప్రవేశించి, బీరువా తాళాలు పగలగొట్టి అందులో ఉన్న బంగారు, వెండి, ఇత్తడి సామాన్లు దొంగతనం చేసినారు.

విశాఖ ప్రజలకు విజ్ఞప్తి:

మీరు మీ ఇళ్ళకు సిసి కేమెరాలకు ఏర్పాటు చేసిన డివిఆర్ బాక్స్ లను గోప్యముగా ఎవరికీ కనిపిందని విధంగా అమర్చుకోవాలని, మీ ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ పెట్టుకోవాలని అలానే మీరు ఎక్కడికైనా వెళితే ఇంటిలో విలువైన బంగారు, వెండి, నగదు ఉంచకూడదని, దూర ప్రయాణాలు వెళ్ళటప్పుడు పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని, పోలీసు వారి విజ్ఞప్తి, లేనిచో ఇలాంటి ఇంటి దొంగతనాలు జరిగి విలువైన వస్తువులు పోయే అవకాశం వుంటుంది కావున తమ తమ వస్తువులను జాగర్త వహించవలసినది గా కోరుచున్నాము. పై కేసుల లో ఉత్తమ ప్రతిభ కనపరచిన పలువురు సిబ్బందికి ప్రశంసించారు.

## దొంగతనం 24గంటల్లో ఛేదించిన పోలీసులు





**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 31 :**విజయనగరం జిల్లా గుర్ల పోలీసు స్టేషన్ పరిధి లో దొంగిలించిన బంగారం స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లుగా గుర్ల ఎస్సై పి.నారాయణరావు తెలిపారు.గుర్ల మండలం పెనుబర్తి గ్రామంలో డిసెంబరు 30న జరిగిన చోరి కేసును ఛేదించి, దొంగిలించిన మూడుం పావు తూలాల బంగారాన్ని స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్టు చేసినట్లు గుర్ల ఎస్ ఐ నారాయ ణరావు తెలిపారు. ఈ గుర్ల మండలం పెనుబర్తి గ్రామానికి చెందిన సుంకరి రాము అనే వ్యక్తి ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఇచ్చిన ఫిర్యాదు లు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేప ట్టామన్నారు. ఫిర్యాదు ఇచ్చిన 24 గంటల్లో కేసు చేధించామని ఎస్సై తెలిపారు.కేసును చేదించుటలో క్రియాశీలకంగా పని చేసిన సిఐ జి.శంకరరావు ఎస్ఐ పి.నారాయనరావు మరి యు సిబ్బందిని చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘు వులు అభినందించారు.

# క్షతగాత్రుడు కానిస్టేబులుకు మెరుగైన వైద్యం






**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 31 :**

విజయనగరం జిల్లా గంట్యాడ మండలం గ్రీన్ ఫీల్డ్ హైవే సమీపంలో డిసెంబరు 30 న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆర్మ్ డ్ రిజర్వు కానిస్టేబులు పి.శ్రీనివాసరావు విజయనగరం పట్టణంలోని తిరుమల మెడి కవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు.సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తిరుమల మెడికవర్ ఆసుపత్రిని సందర్శించి, ఆసుపత్రి వైద్యులతో మాట్లా డి, శ్రీనివాసరావు ఆరోగ్య పరిస్థితి గురించి అడి గి తెలుసుకొని, తీవ్రంగా గాయపడిన శ్రీనివాస రావుకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. వైద్యుల సూచనలతో శ్రీనివా సరావుకు నిపుణుల పర్యవేక్షణలో మెరుగైన చికిత్సను అందించేందుకు విశాఖపట్నంకు మెడికవర్ ఆసుపత్రికి తరలించారు.ఆర్మ్డ్ రిజ ర్వులో కానిస్టేబులుగా పని చేస్తున్న పి.శ్రీనివాస రావు బొడ్డవర చెక్ పోస్టు వద్ద విధులు నిర్వ హించేందుకు గాను మోటారు సైకిలుపై వెళ్ళు చుండగా అతి వేగంతో వస్తున్న కారు ఆటోను ఢీ కొనడంతో, ఆటో పల్టీలు కొట్టి,కానిస్టేబులు శ్రీనివాసరావును ఢీ కొనడంతో తీవ్రంగా గాయ పడ్డారు. ప్రమాదం జరిగినట్లుగా సమాచారం అందిన వెంటనే,విజయనగరం రూరల్ సిఐ బి. లక్ష్మణరావు, గంట్యాడ ఎస్ఐ సాయికృష్ణ మరియు సిబ్బంది విజయనగరం పట్టణంలోని తిరుమల మెడికవర్ ఆసుపత్రిని తరలించారు.

జిల్లా ఎస్పీ వెంట ఎ.ఆర్ అదనపు ఎస్పీ జి.నాగే శ్వరరావు, ఆర్లు ఎన్. గోపాల నాయుడు, శ్రీనివా సరావు,విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణరా వు మరియు ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మీ క్రమ శిక్షణ, అంకిత భావమే ఉద్యోగులకు స్ఫూర్తిదాయకం

**ఆత్మీయ వీడ్కోలు సభలో - విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**




**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్ డిసెంబర్ 31 :**

ఉద్యోగ విరమణ చేసిన ఎస్ఐ, ఆర్.ఎస్.ఐ., హెడ్ కానిస్టేబుల్ మరియు హెూంగార్డ్ పోలీసులు సేవలను కొనియాడుతూ ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలికిన జిల్లా ఎస్పీ,సుదీర్ఘ కాలం పోలీసుశాఖలో బాధ్యతాయుతంగా ఎంతో క్రమ శిక్షణతో విధులు నిర్వహించి ఉద్యోగవిరమణ మరియు స్వచ్చంద విరమణ చేసిన (1) డిటిసి ఎస్సై జి.త్రినాధరావు (2) ఆర్ఎస్సై బి.సన్యాసి రాజు, (3) హెచ్.సి. ఎం.గణేష్, (4) హెూంగార్డు కె.రామారావులకు జిల్లా పోలీసుశాఖ తరుపున జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ గారు జిల్లా పోలీసు కార్యాలయంలోమంగళవారం ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, మాట్లాడుతూ - పోలీసుశాఖకు మంచి సేవలందించి నేడు ఉద్యో గ విరమణ చేస్తున్న ఎస్సై గలావిల్లి త్రినాధరా వు, ఆర్ఎస్సై బండారి సన్యాసిరాజు, హెడ్

కానిస్టేబుల్ మిర్తిపాటి గణేష్, హెూంగార్డు కాజా రామారావులకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు విధులను నిర్వహించడంలో క్రమశిక్షణ, అంకిత భావంతో పనిచేసి, ఇతర పోలీసు ఉద్యో గులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నా రు. పోలీసు ఉద్యోగంలో ప్రతీ రోజూ ఒక కొత్త రకమైన సవాలు ఎదురవుతూనే ఉంటుందని, వాటిని సమయస్ఫూర్తితో ఎదుర్కొని, సవాళ్ళు ను అధిగమించాల్సి ఉంటుందన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు అధికారులను

వారి విధులను సక్రమంగా నిర్వహించడంలోను, వారి పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దడంలోను వారి భాగస్వామ్యుల పాత్ర ఎనలేనిదన్నారు. ఉద్యోగ విరమణ తరువాత పోలీసు ఉద్యోగు లు తమ సమయాన్ని తమ ఆరోగ్యంపైనా,

కుటుంబ సభ్యుతో గడిపేందుకు వెచ్చించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఉద్యోగ విరమణ మరియు స్వశ్చంద ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు అధికారులు తమ సర్వీసులో ఎదురైన అనుభ వాలను, విలువైన సలహాలను పోలీసుశాఖకు

అందించాలన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు ఏ నమస్య వచ్చినా తా ను అందుబాటులో ఉంటానని, వారికి అవసర మైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తాన ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ భరోసా కల్పించా రు.అనంతరం, ఉద్యోగ విరమణ చేసిన ఎస్సై గలావిల్లి త్రినాధరావు దంపతులను, ఆర్ఎస్సై బండారు సన్యాసిరాజు, హెడ్ కానిస్టేబుల్ మిర్తిపాటి గణేష్, హెూంగార్డు కాజా రామారా వులను పోలీసుశాఖ తరుపున జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సాలువలు, పూల మాలలు, గిఫ్ట్, సన్మాన పత్రాలతో సత్కరించి, ఘనంగా ఆత్మీ య వీడ్కోలు పలికారు. అదే విధంగా జిల్లా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరుపున ఎస్సై జి.త్రినాధరావుకు జిల్లా ఎస్పీ జ్ఞాపికనుచెక్కు అందజేసారు. ఉద్యోగ విరమణ చేసిన పోలీసు ఉద్యోగులు వారి సర్వీసులో సహకరించిన అధికారులకు,సిబ్బందికి తమ కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుశాఖ తరుపున ఎస్పీ తమకు ఆత్మీయ వీడ్కోలు ను పలకడం,సన్మానించడం తమ జీవితంలో ఎన్నటికీ మరువలేమని జిల్లా ఎస్పీగార్కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కె చౌదరి, ఆరలు గోపాల్ నాయుడు, రమేష్ కుమార్, శ్రీనివాసరావు, పోలీసు అసోసియేష ను అడహక్ సభ్యులు కే.శ్రీనివాస రావు, కో-ఆ ఫరేటివ్ సభ్యులు, ఇతర పోలీసు అధికా రులు, సిబ్బంది, పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొని, ఉద్యోగవిరమణచేస్తున్న ఉద్యోగులకు శుభాకాం క్షలు తెలిపారు.

## వర్షాలకు దెబ్బతిన్న రాజ్మా పంటను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి







**రైతులను ఆదుకోవాలని కోరిన సర్పంచ్ కుందేరి రామకృష్ణ**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 31:**ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు వేసిన రాజ్మా పంట తీవ్రంగా నష్టపోయింది. నష్టపోయిన రాజ్మా పంటలను మండల వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీలో పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పంట పొలాలలో నష్టపోయిన రాజ్మా పంటలను స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట బీమా చేయించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా కృషి చేయాలని సర్పంచ్ రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో దామనపల్లి అగ్రికల్చర్ అసిస్టెంట్ జోసెఫ్, ఎస్బిఐ ఇన్సూరెన్స్ ఏజెంట్ సాగిన వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకులకు,ఆత్మీయ వీడ్కోలు

**నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి,**

**విశాఖ క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 31**

నగర పోలీసు శాఖ నందు విధులు నిర్వర్తించి, మంగళవారం ఉద్యోగ విరమణ చేసిన నలు గురు ( 01 సీఐ, 01ఎస్.ఐ , 01 ఉమెన్ ఎ.ఎస్. ఐ లు, 01 ఎ.ఎస్.ఐ ) లను నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్. పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నకు ఆహ్వానించి , వారి కుటుంబసభ్యులు మరియు పోలీసు అధికారుల సమక్షంలో శాలువాతో సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

పదవీ విరమణ పొందిన వారి వివరాలు1. జి.ఆర్.కే తులసీ దాస్, సీఐ,2. పి వి రమణా రెడ్డి, ఎస్.ఐ 3. కురిమీన వెంకట జ్యోతి, ఉమెన్ ఏ.ఎస్.ఐ 4. ఓ. శ్రీనివాస రావు, ఏ.ఎస్. ఐ. అనంతరం సి.పి. పదవీ విరమణ పొందిన నలుగురు కుటుంబ సభ్యులతో మాట్లాడి , పోలీస్ శాఖలో 40 ఏళ్ళకు పైగా సుధీర్ఘ సర్వీస్ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు, నలు గురు సిబ్బందికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ , వారి కుటుంబ సభ్యులు , పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో సత్కరించి వీడ్కో లు తెలిపారు.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

## గంగుల గెడ్డ, ఎర్రి గెడ్డలను పరిశీలించిన

జీ.వీ.ఎం.సీ కమిషనర్



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ డిసెంబర్ 31. :** నగరంలోని ప్రధాన గెడ్డలలోని వ్యర్ధాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగ ళవారం ఆయన జీవీఎంసీ జోన్-5 పరిధిలో గల గంగుల గెడ్డ, ఎర్రి గెడ్డలను జీవీఎంసీ ప్రధాన ఇం జనీరు పి.శివప్రసాదరాజు తో కలిసి పరిశీలించా రు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మా ట్లాడుతూ విశాఖపట్నం పోర్టు వద్ద సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ సమీపంలోని కలుస్తున్న గంగు ల గెడ్డ, ఎర్రిగెడ్డలోని వ్యర్ధాల వెలిగితీత పను లను పరిశీలించామని తెలిపారు. పోర్టు వద్ద నిర్వహిస్తున్న ఎర్రిగెడ్డ, గంగులు గెడ్డ వద్ద వ్యర్ధా లను, సిల్టు వెలికితీసిన పిదప ఆ వ్యర్ధాలును పొడిబారిన వెంటనే కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలించాలని ప్రధాని ఇంజనీరును ఆదేశించారు. పోర్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగులు గెడ్డలోని వ్యర్ధాలు ఫ్లోటింగ్ ట్రేష్ బారీ యర్ల ద్వారా జరుగుతున్న ప్రక్రియను పరిశీలిం చారు. ఎర్రి గెడ్డలోని వ్యర్ధాలు తొలగించు విధా నాన్ని పరిశీలించి ఫ్లోటింగ్ ట్రేష్ బారీయర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించా రు. ఎర్రిగెడ్డ సమీపంలో పోర్టుకు సంబంధించిన ట్రైన్ ట్రాక్ వద్ద వ్యర్ధాలు నిలిచిపోయి వున్నం దున పోర్ట్ అధారిటీ వారికి లేఖ రాసి వాటిని శుభ్రపరిచే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యర్ధాలు వలన భూమి, వాయు కాలుష్యం ఏర్పడి దుర్వాసన రాకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. అలాగే గెడ్డల్లో తీసిన సిల్ట్ ను పొడిబారిన వెంటనే తరలించాలన్నా రు. గెడ్డలో అధికంగా ప్లాస్టిక్ వ్యర్ధాలు వస్తున్నా యని జనవరి 1వ తేదీ నుండి నగరంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించడమైనదని, ఇకపై గెడ్డ ల్లో ప్లాస్టిక్ వ్యర్ధాలు లేకుండా ప్రజలకు అవగా హన కల్పిస్తూ ప్లాస్టిక్ రహిత విశాఖను అభివృ ద్ధిపరచాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డా. నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజినీరు సంపత్ కుమార్, కార్యనిర్వాహక ఇంజినీర్లు తారాప్రసన్న, చిరం జీవి, ఎ.ఎమ్.ఒ.హెచ్. డా. సునీల్ కుమార్, పోర్ట్ సహాయక ఇంజినీరు కె.వి.రమణ తదితరు లు పాల్గొన్నారు.

## గ్రామస్తులు రోడ్డుకు అడ్డంగా బైఠాయింపు





**పద్మనాభం. పెన్ పవర్ డిసెంబర్ 31 :** రెండు జిల్లాలకు మధ్యలో అనుకొని ఉన్న విజ యనగరం నుండి సింహాచలం రోడ్డుకు ఆనుకొని ఉన్న రెడ్డిపల్లి గ్రామంలో గత పది సంవత్సరాలు గా రోడ్డు పూర్తిగా గుంతలు, ఏర్పడ, కనీసం మ రమ్మతులకు నోచుకోకుండా ఉన్న రోడ్డు పై ప్ర యాణించడానికి నరకయాతన పడుతున్నా రు. ఈ రహదారి మార్గం గుండా ప్రయాణించే వాహ నదారులు ప్రతిరోజు మూడు నుండి నాలుగు ప్రమాదాలు జరుగుతూ ఉన్న ప్పటికీ అధికా రులు ప్రజాప్రతినిధులు, నమ్మక నిరత్తినట్లు, మా బాధ్యత కాదులే అన్నట్టు గాలికి వదిలేసా రు, ఏ రోజు కూడా ఏ అధికారి ప్రజాప్రతినిధులు వచ్చి చూసిన పాపానికి పోలే దు, మత్తు నిద్రలో చూసి చూడనట్లుగా వ్యవ హరిస్తున్నారు అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, పలుమార్లు ఫిర్యా దు చేసిన పత్రికల్లో ప్రచురింప చేసిన ఈ రహదా రి కనీస మరమ్మతులకు కూడా నోచుకోలేదు ఏ ప్రభుత్వాలు వచ్చిన ఈ రోడ్డును పూర్తి చేయడా నికి కంకణం కట్టుకో వడం కష్టతరంగా మారింది. ఈ మారు గ్రామస్తులు.అందరూ ఒక తాటిపై వచ్చిపార్టీలకు అతీతంగా గ్రామానికి నడిరోడ్డు పైన రామాలయం ఎదురుగా రోడ్డుపై రెండు పరదాలు వేసి స్త్రీలు ముందుగా. బైఠాయించా రు దాంతో పురుషులు కూడా చేరి పర్దాలు పై వారికి మద్దతుగా కూర్చు న్నారు. ఉదయం 8 గంటలకు రోడ్డుపైకి వచ్చి కూర్చోవడంతో అదే సమయంలో పాఠశాలలో బ్యాంకులకు హాస్పి టల్కు వెళ్లాల్సిన ఉద్యోగు లు విద్యార్థులు ఉపాధ్యాయులు బ్యాంకు ఉద్యోగులు రావ డంతో కార్లు సింహాచలం విజయ నగరం సాలూ రు ఆర్టీసీ డిపోలకు సంబంధించి న 17 బస్సు లు ఇరువైపులా ఇరుక్కుపోయాయి. బ్యాంకు లు సమయానికి ప్రారంభించలేకప యారు. 8 గంటల నుండి 11 గంటల వరకు ఈ కార్యక్రమం భారీగా సాగింది. అతి కార్యక్రమాన్ని ఎలా అయినా నివారించాలని పద్మనాభం ఎస్సై సురేష్ కొంతమంది పోలీసులతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. అయితే గ్రామస్తుల సంఖ్య ఎక్కువ అవ్వడంతో పోలీసులు కూడా ఏమీ చేయలేక కొంతసేపు గ్రామస్తులు మద్దతు గా నిలుస్తూ ఉన్నట్లు ఉండే తరువాత వారితో చర్చలు జరిపించారు అయినా గ్రామస్తులు వి నక పోవడంతో ఈ సమయంలోనే భీమ్లి డివిజ న్ సి.పి.ఎం నాయకులు రవానర్సింగరావు పా ల్గొన్నారు. ఇకనైనా ఈ రోడ్డుకి మోక్షం కలగాల ని పరిసర గ్రామ ప్రాంత ప్రజలు వేడుకుంటు న్నారు

# ఎన్డీఏ ప్రభుత్వమిచ్చిన హామీలు నిలబెట్టుకుంటుంది



టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు



**గోపాలపట్నం, పెన్ పవర్, డిసెంబర్ 31 :** ఎన్డీఏ ప్రభుత్వం అనుకున్న సమయానికంటే ముందుగా పింఛన్ల పంపిణీ చేస్తుందని, కుటమి ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ పథకాల అమలలో పింఛన్లను పెంచి, ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వమని నిరూపించుకుందని, గత రెండు నెలలగా అనుకున్న సమయాన్ని కంటే ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదే అని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభనగర్లో సామాజిక పింఛన్లను ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా నందవరపు సోములు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోలో ఉన్న సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, అందులో భాగంగా అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు భోజనం వసతి కల్పించి, గ్యాస్ సిలిండర్లను సంవత్సరానికి మూడు ఉచితంగా అందిస్తుందని, ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు గడవకముందే సూపర్ సెక్స్ పథకాలు అమలు చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయం సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# నాన్ పివిటిజి గిరిజనులకు గృహాలు మంజూరు చేయాలి



గిరిజన సంఘం నాయకులు సొలగం గాసిరాం దొర, నర్సింగరావు పడాల్.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్31.** నాన్ పివిటిజీ ఆదివాసి గిరిజనులందరికీ గృహాలు మంజూరు చేయాలని ముంచంగిపుట్టు మండల ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సొలగం గాసిరం దొర ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, తహసిల్దార్ నరసమ్మకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గాసిరందొర మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గిరిజన ప్రాంతంలో నివసిస్తున్న పీవీటీజీలకు మాత్రమే పిఎం జన్ మన్ నిధులు కేటాయించి గృహాలు మంజూరు చేస్తున్నారని, నాన్ పివిటీజిలకు పీఎం జన్ మన్ గృహ నిర్మాణ పథకాలు వర్తించకుండా చేయడం సరికాదన్నారు. పీవీటీజీలకు పిఎన్ జన్మన్ నిధులు కేటాయించిన మాదిరిగానే ఆదివాసి గిరిజన ప్రాంతంలో నివసిస్తున్న భగత, వాల్మీకి, మాలి, కొండ కుమ్మరి, కొటియ, కమ్మర, గౌడు తదితర తెగల కులాల వారికి సైతం ఆరు లక్షల రూపాయలు కేటాయించి అర్హులైన వారందరినీ గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మంజూరైన గృహాలు అర్ధాంతంగా నిలిచిపోయిన వాటిని సైతం బిల్లులు మంజూరు చేయాలని, ఎన్టీఆర్ గృహాలు, ఇందిరమ్మ గృహాలు, పిఎంఎవై పథకాలలో గృహాలు మంజూరైన వాటిని సైతం బిల్లులు చెల్లింపుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బేస్మెంట్ లెవెల్, లింటల్ లెవెల్ పూర్తయిన వారిని తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి గృహాలు మంజూరు కాని వారిని సైతం ఇళ్లు మంజూరు చేయాలన్నారు. పివిటిజీలకు పీఎంజన్ మన్ నిధులు కేటాయించిన మాదిరిగానే ఆదివాసులందరికీ ప్రత్యేక నిధులు కేటాయించి అర్హులైన వారందరికినీ గృహ నిర్మాణాలకు పారదర్శక సర్వే చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గతంలో అనేక ధపాలు స్పందన, మీకోసం కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్, హౌసింగ్ డిఈలకు వినతులు సమర్పించగా పారదర్శక సర్వేలు చేపట్టి దశల వారీగా గృహాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ నేటికీ ఎటువంటి సర్వేలు చేపట్టడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని లేనిపక్షంలో మండల తహసిల్దార్, హౌసింగ్ కార్యాలయాలను ముట్టడిస్తామని, జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో భారీ నిరసన ర్యాలీలు చేపట్టేందుకు సంసిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు బాలరాజు, సొన్ను, ప్రహ్లాద్, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారి వైకుంఠ ద్వార దర్శనం కోసం విస్తృత ఏర్పాట్లు



కార్యనిర్వహణాధికారి వెంద్ర త్రినాధరావు





**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 31 :** శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం సింహాచలంలో జనవరి 10వ తేదీన జరగబోయే వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లపై ఆలయ కార్యనిర్వహణాధికారి వెంద్ర త్రినాధరావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు రమణ ఆచార్యులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు రాంబాబుతో పరిశీలించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారి ఆలయం జరిగే వైదిక కార్యక్రమాలు మరియు విద్యుత్ దీపాలంకరణ, భక్తులకు మంచినీటి సరఫరా, సీసీ కెమెరాలు, బార్కేడింగ్ మరియు క్యూలైన్లు ఏర్పాటు, ముఖ్యంగా కొండపైన కొండ క్రింద ట్రాఫిక్ నియంత్రణ పోలీస్ బందోబస్తు క్యూ లైన్లో నిర్వహణ అన్న ప్రసాద విభాగం ద్వారా భక్తులకు ఫలహారాలు ఏర్పాట్లు, పారిశుధ్య నిర్వహణ, వివిధ అంశాలపై ఆలయ ఈవో త్రినాధరావు సిబ్బందికి తగు సూచనలు చేశారు.

# విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదగా పింఛన్లు పంపిణీ









**గోపాలపట్నం, పెన్ పవర్, డిసెంబర్ 31 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం, జీవీఎంసీ 58, 60వ వార్డులో ఒకరోజు ముందుగా డిసెంబర్ 31న ఉదయం ప్రభుత్వ విప్, గణబాబు చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. 91వ వార్డులో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గణబాబు తనయుడు యువనేత మౌర్య సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వితంతువులకు, వృద్ధులకు, వికలాంగులకు మొదటి రోజే నూరుశాతం పింఛన్లు పంపిణీ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని తెలియజేశారు. పింఛన్ల కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు